జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 15 సంచిక 284 విశాఖపట్నం | బుధవారం 29 జూన్ 2022 | 8 పేజీలు | వెల : 5.00




# పిల్లల భవిష్యత్తుపై నీలినీడలు..!

ఒక కొత్త నివేదిక ప్రకారం, విద్యా సహాయం అవసరమయ్యే సంక్షోభ ప్రభావిత దేశాలలో పాఠశాల వయస్సు పిల్లల సంఖ్య 2016 లో 75 మిలియన్ల మంది వుండగా, ప్రస్తుతం 222 మిలియన్లకు పెరిగిందని ఐక్యరాజ్యసమితి జూన్ 21, 2022న ప్రచురించిన నివేదిక పేర్కొన్నది. వారిలో, 78.2 మిలియన్లు తరచుగా దీర్ఘకాలిక సంఘర్షణలు, అత్యవసర పరిస్థితుల కారణంగా పాఠశాలకు దూరంగా ఉన్నారు. సంక్షోభం బాధిత పిల్లల సంఖ్య, విద్య అవసరం ఉన్న కౌమారదశలోని వారు అనే విశ్లేషణ ప్రకారం, బడి బయట ఉన్న పిల్లలలో 54 శాతం మంది బాలికలు, 17 శాతం మంది క్రియాత్మక ఇబ్బందులతో బాధపడుతున్న పిల్లలు,16 శాతం మంది బలవంతంగా వేరే ప్రాంతాలకు తరలించబడినవారూ వున్నారు.అత్యవసర పరిస్థితులు, దీర్ఘకాలిక సంక్షోభాలలో విద్య కోసం ఐక్య రాజ్య సమితి ప్రపంచ నిధి, సాయుధ పోరాటాలు, బలవంతంగా వేరే ప్రాంతాలకు తరలింపులు, వాతావరణ ప్రేరిత విపత్తులు, దీర్ఘకాలిక సంక్షో భాల కారణంగా నాణ్యమైన విద్యను కోల్పోతున్న బాలికలు, అబ్బాయిల సంఖ్యను ఎడ్యుకేషన్ కెనాట్ వెయిట్ (ఇసిడబ్ల్యు) ప్రధానంగా పేర్కొన్న అంశాలు ఎంతో ఆందోళనకరంగా ఉంది. సంక్షోభ పీడిత ప్రాం తాల్లో నివసిస్తున్న దాదాపు 119.6 మిలియన్ల మంది పిల్లలు పాఠశాలకు హాజరయ్యారు కానీ గణితం లో లేదా పఠనంలో కనీస నైపుణ్యాన్ని సాధించలేక పోయారని కనుగొన్నారు. మరో 24.2 మిలియన్లు ప్రీ-ప్రైమ రీ, ప్రైమరీ లేదా సెకండరీ స్కూల్‌లో గణితం లేదా పఠనంలో కనీస నైపుణ్యాన్ని సాధిస్తున్నారు, అయితే ఇప్పటికీ సంక్షోభాల వల్ల ప్రభావితమయ్యారు. వీరికి మద్దతు అవసరం అని స్పష్టం చేసింది. 84 శాతం మంది పూర్తిగా బడి బయట ఉన్న పిల్లలు లేదా 65.7 మిలియన్లు దీర్ఘకాలిక సంక్షోభాలు ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్నారని నివేదిక పేర్కొంది. ఈ 65.7 మిలియన్లలో మూడింట రెండొంతుల మంది ఆఫ్ఘనిస్తాన్, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఇథియోపియా, మాలి, నైజీరియా, సోమాలియా, దక్షిణ సూడాన్, **(మిగతా 2లో..)**

## జగన్ కు కరకట్ట సవాల్



తాడేపల్లి,ప్రజాపాలన ప్రతినిధి:ఏపీలో వైసీపీ వర్సెస్ టీడీపీగా సాగుతున్న రాజకీయాల్లో అమరావతి వ్యవహారం ఎప్పుడూ ఆసక్తికరమే. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజధానిగా ఎంపికైన అమరావతికి మద్దతు పలికి, ఆ తర్వాత ప్లేటు మార్చిన వైఎస్ జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. దీంతో అమరావతిలో భూముల ధరలు అమాంతం పడిపోయాయి. ఇప్పుడు వాటిని సాకుగా చూపుతూ విజయవాడకు రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉండవల్లి కరకట్ట విస్తరణ కోసం భూముల్ని సేకరించేందుకు జగన్ చేస్తున్న ప్రయత్నాలకు చంద్రబాబు చెక్ పెడుతున్నట్లు తెలుస్తోంది.

**ఉండవల్లి కరకట్ట విస్తరణ**

విజయవాడ ప్రకాశం బ్యారేజీ పక్కన కృష్ణానదీ పరివాహక ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న ఉండవల్లి కరకట్టను విస్తరించాలని వైసీపీ ప్రభుత్వం భావించింది. ఇందుకోసం రూ.150 కోట్ల రూపాయలతో ఓ భారీ ప్లాన్ రూపొందించింది. అయితే ఇక్కడ రైతుల నుంచి భూసేరరణ చేపట్టాల్సిన అవసరం ఏర్పడింది. అయితే ఇక్కడ టీడీపీ హయాంలో భారీగా రేట్లు పలికిన భూముల్ని వదులుకునేందుకు రైతులు సిద్ధపడటం లేదు. మరోవైపు సీఆర్డీయే భూసేకరణ చేపట్టకుండానే కరకట్ట పనులు మొదలుపెట్టేందుకు ప్రయత్నిస్తే రైతులు అడ్డుకున్నారు. దీంతో చేసేది లేక సీఆర్డీయే భూసేకరణ ప్రక్రియ ప్రారంభించింది.

## విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ..

### విద్యాశాఖలో నాడు-నేడుపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి,ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం విద్యాశాఖలో నాడు-నేడు, డిజిటల్ లెర్నింగ్‌పై సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో బైజూస్‌తో ఒప్పందం దృష్ట్యా విద్యార్థులకు సంబంధిత కంటెంట్ అందించడంపై సీఎం జగన్ చర్చించారు. అలాగే సెప్టెంబరులో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇవ్వడంపై సమీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తరగతి గదుల్లో డిజిటల్ స్క్రీన్ల ఏర్పాటుపై కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామన్నారు.. సెప్టెంబరులో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ఇస్తామని, ఆ ట్యాబ్‌లో బైజూస్ కంటెంట్‌ను లోడ్ చేయాలని తెలిపారు. దీనికి తగినట్టుగా ట్యాబ్ స్పెసిఫికేషన్స్, ఫీచర్లు ఉండాలన్నారు ఇవి నిర్ధారించాక ట్యాబ్‌ల కొనుగోలు ప్రక్రియ మొదలుపెట్టాలని పేర్కొన్నారు.. టెండర్లు పిలిచేటప్పుడు నాణ్యత, డ్యూరబులిటీని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. 8వ తరగతిలో ఇచ్చే ట్యాబ్ సంబంధిత విద్యార్థి తర్వాత చదివే తరగతులకు కూడా అంటే 9, 10 తరగతుల్లో కూడా పనిచేయాలని తెలిపారు. అందుకే నిర్వహణ కూడా అత్యంత ముఖ్యమని, ఏదైనా సమస్య వస్తే వెంటనే దాన్ని రిపేరు చేసే అంశాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలన్నారు. నిర్దేశిత సమయంలోగా ట్యాబ్‌లు పిల్లలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంచి కంపెనీలను పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు.

## హెలికాప్టర్ ప్రమాదంలో నలుగురు దుర్మరణం

ముంబై, ప్రజాపాలన ప్రతినిధి: అరేబియా సముద్రంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో నలుగురు మరణించారు. ఓఎన్‌జీసీ (ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్)కు చెందిన ఒక హెలికాప్టర్.. అరేబియా సముద్రంలో ఉన్న సైట్ వద్దకు బయలు దేరిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ముంబై తీరానికి 50 నాటికన్ మైళ్ల దూరంలో ల్యాండ్ అవ్వాల్సిన రిగ్‌కు సుమారు 1.5 కిలోమీటర్ల దూరంలో **(మిగతా 2లో..)**



## పారిస్ టూర్‌లో సీఎం..

### కూతురు స్నాతకోత్సవంలో పాల్గొననున్న జగన్

తాడేపల్లి,ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మంగళవారం రాత్రి ఫ్రాన్స్ రాజధాని పారిస్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. విజయవాడ సమీపంలోని గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఆయన ప్రత్యేక విమానంలో పారిస్ వెళ్లారు. ఈ సందర్భంగా జగన్‌కు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు వీడ్కోలు పలికారు. పారిస్‌లో చదువుతున్న తన కూతురు కళాశాల స్నాతకోత్సవానికి జగన్ హాజరుకానున్నారు. ఆదాయానికి మించి ఆస్తులున్న కేసుల్లో నిందితుడిగా ఉన్న జగన్ తన పారిస్ టూర్‌కు అనుమతించాలని పిటిషన్ దాఖలు చేసి నాంపల్లిలోని సీబీఐ ప్రత్యేక కోర్టు నుంచి అనుమతి తీసుకున్నారు. పారిస్‌లో పర్యటించేందుకు జగన్‌కు 10రోజుల పాటు కోర్టు అనుమతించింది. ఈ పర్యటన ముగించుకుని జగన్ జులై 3న తిరిగి రానున్నారు.

## మాటల కంటే ..చేతలకే ప్రాధాన్యమిచ్చిన మేధావి పీవీ: చంద్రబాబు



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: పీవీ నరసింహ రావు 101వ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా పీవీని స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భూసంస్కరణలు అమలు చేశారని, ప్రధానిగా ఆర్థిక సరళీకరణ విధానాల ద్వారా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించారని కొనియాడారు. మాటల కన్నా చేతలకే ప్రాధాన్యమిచ్చిన మేధావి పీవీ నరసింహారావు అంటూ చంద్రబాబు కీర్తించారు. **(మిగతా 2లో..)**



## తిరుపతి కోర్టుకు నటులు మోహన్‌బాబు, విష్ణు, మనోజ్

తిరుపతి,ప్రజాపాలన ప్రతినిధి: నటుడు మంచు మోహన్‌బాబు మంగళవారం తిరుపతి కోర్టుకు హాజరయ్యారు. ఆయనతో పాటు కుమారులు మంచు విష్ణు, మంచు మనోజ్ కూడా కోర్టుకు వచ్చారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారన్న ఆరోపణల నేపథ్యంలో 2019లో అ?వ్పటి ప్రభుత్వం మోహన్‌బాబుపై కేసు నమోదు చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో 2019లో మదనపల్లి హైవేపై మోహన్‌బాబు ఫ్యామిలీ ఆందోళన చేసింది. దీంతో ఆరోజు కేసు నమోదు చేశారు. ఇదే కేసులో ఇవాళ కోర్టుకు హాజరయ్యారు. అయితే న్యాయస్థానం ఈ కేసు విచారణను సెప్టెంబర్ 20కు వాయిదా వేసింది.

## ‘జియో’కు... ముఖేష్ అంబానీ రాజీనామా...

### పగ్గాలు చేపట్టిన ఆకాశ్



ముంబై,ప్రజాపాలన ప్రతినిధి: రిలయన్స్ జియో ఛైర్మన్ పదవికి ముకేశ్ అంబానీ రాజీనామా చేశారు. ఆ స్థానంలో... ఆయన కుమారుడు ఆకాశ్ అంబానీ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. కాగా... ముకేశ్ అంబానీ తన రాజీనామాను మంగళవారం ప్రకటించినపప్పటికీ... అది సోమవారం నుంచే అమల్లోకి వచ్చింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ డిజిటల్ విభాగం, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్... అంబానీ రాజీనామా జూన్ 27 నుండే అమల్లోకి వచ్చినట్లు మంగళవారం ప్రకటించింది. నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న ముకేశ్ అంబానీ కుమారుడు ఆకాష్ అంబానీని బోర్డు ఛైర్మన్‌గా నియమించినట్లు సంస్థ ప్రకటించింది. ఇక ఆకాష్ స్థానంలో... జూన్ 27 నుంచి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పంకజ్ మోహన్ పవార్ బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా సోమవారం(జూన్ 27)న జరిగిన వారి సమావేశంలో డైరెక్టర్ల బోర్డ్ తీసుకున్న వివరాలిలా ఉన్నాయి... (ఎ) వాటాదారుల ఆమోదానికి లోబడి 27 జూన్ 2022 నుండి ప్రారంభమయ్యే ఐదు సంవత్సరాల కాలానికి ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా నియమితులైన రమీందర్ సింగ్ గుజ్రాల్, కేవీ చౌదరి నియామకాలకు ఆమోదం. (బి) వాటాదారుల ఆమోదానికి లోబడి... సోమవారం(27 జూన్) నుండి ప్రారంభమైన ఐదు సంవత్సరాల కాలానికి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పంకజ్ మోహన్ పవార్ నియామకానికి ఆమోదం. (సి) కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఛైర్మన్‌గా నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆకాష్ ఎం అంబానీ నియామకానికి ఆమోదం




# రోటరీ క్లబ్ ఆఫ్ చీరాలకు అవార్డుల వెల్లువ,రోటరీఉత్సవాలలో ఏకంగా 14అవార్డులు




చీరాల, జూన్ 28, ప్రజాపాలన : మానవత్వానికి, సేవాభావానికి మూర్తిమత్వ రూపం.., మదర్ థెరిస్సా అయితే, ప్రతి రూపం..., రోటరీ క్లబ్ చీరాల అనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలు, ఎన్ని ఉన్నా అలుపెరగ కుండా, విశ్రమిం చకుండా, ఏడాది పొడుగునా ఇంచుమించు రోజుకొకటి లెక్కన, సేవాకార్యక్రమాలు నిర్వహించడం అంటే,అత్యంత క్లిష్టమైన విషయం. క్లిష్టతరమైనా కూడా, మనసుపెట్టి అంకితభావంతో మనస్ఫూర్తిగా నిరంతరసేవలు అందిస్తూ, భావితరాల వారికి సైతం స్ఫూర్తిగా నిలిచిన ఘనత రోటరీ క్లబ్ ఆఫ్ చీరాలకు దక్కుతుంది.ప్రత్యేకించి 2021-22 రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రెటరీ పోలు దాసురామకృష్ణ, కోశాధికారి బాలగోపాల్‌కుమార్, రోటరీసభ్యుల సమిష్టిసహకారంతో, సామాజిక సేవాకార్యక్రమాల నిర్వహణ లో, చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించేలా, 2021-22 రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల కార్యవర్గం,ప్రజలకు సేవలు అందించి, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాలను అగ్రస్థానంలో నిలిపింది. ఈ అత్యుత్తమ సేవలైన కుట్టు మిషన్ల పంపిణీ,నిత్యావసరాల పంపిణీ, దుప్పట్ల్లు, కోవిడ్ సమయంలో మాస్క్ లు పంపిణీ, ఓకేషనల్ ట్రైనింగ్, చెస్ శిక్షణ, యువజన వారోత్సవాల నిర్వహణ, ఆరోగ్య పరిరక్షణ నియంత్రణ, చికిత్స కు చేపట్టిన చర్యలు, రక్త దాన శిబిరాల నిర్వహణ, నోటు పుస్తకాల పంపిణీ, పల్స్ పోలియో కార్యక్రమాలు, కంటి వైద్య శిబిరాలు, మొక్కలు నాటటం, పోషకాహార పంపిణీ తదితర 14 అంశాలలో,అవుట్ స్టాండింగ్ సేవలు అందించినందుకు 14అవార్డులు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలను రోటరీ ప్రముఖుల చేతుల మీదగా రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి. వెంకట సురేష్ అందుకున్నారు.లెక్కలేనన్ని అనేక రకాలైన సామాజిక సేవాకార్యక్రమాలను నిర్వహించిన ఘనత, రోటరీక్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకటసురేష్, సెక్రటరీ పోలుదాసు రామ కృష్ణలకే దక్కుతుంది.ఏకంగా రోటరీ యువజనవార్షికోత్సవాలు అన్నరీతిలో,ఏడాదిపొడవునా సేవల కొనసాగిస్తూనే ఉండటం ప్రశంసనీయం.

**రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల సభ్యుల ప్రత్యేకత....**

రోటరీక్లబ్ ఆఫ్ చీరాలలో సభ్యులందరూ,ఆయారంగాలలో అత్యంత ప్రముఖులు, కనీసం వారి అపాయింట్మెంట్ దొరకడం కోసం ఎదురుచూ డాల్సిందే.రోటరీ క్లబ్ ఆఫ్ చీరాలలో సభ్యులందరూ కూడా, సామాజిక సేవాదృక్పథం కలి గినవారు కావటం గొప్పవిషయం.అటువంటివారు సేవాకార్యక్రమాలు నిర్వహించే సమయంలో, తమ హోదాను పక్కనపెట్టి, స్వయంగా సేవలందిస్తూ ఉండటం, ప్రశంసనీయం, అభినందనీ యమే కాకుండా, నేటి యువతకు స్ఫూర్తినిచ్చే అంశం.

**రోటరీ అధ్యక్షుల సేవాగుణాన్ని, సామాజిక సేవాదృక్పథాన్ని ఖచ్చితంగా అభినందించాల్సిందే....**

గత ఏడాది జూలై 4వతేదీ రోటరీక్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన దోగుపర్తి వెంకటసురేష్ సేవాగుణాన్ని, సామాజిక సేవాదృక్పథాన్ని ఖచ్చితంగా అభినందించా ల్సిందే. పట్టువదలని విక్రమార్కునిలా, నిరంతరసామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు, వాటిని విజయవంతం చేసేందుకు, రోటరీ సభ్యుల సమిష్టి సహకారంతో, అహర్నిశలు శ్రమించిన తీరు నిజంగా అభినందించాల్సిందే. ఆస్తులు ఉండాల్సిన అవసరమే లేదు సేవ చేయాలనే ఆలోచన, దృఢ సంకల్పం సామాజిక సేవా దృక్పథం ఉంటే చాలు. మన దగ్గర లేకపోయినా దాతల దగ్గర నుంచి అయినా సహకారం తీసుకుని కార్యక్రమాన్ని నిర్వహించడం కత్తి మీద సామే. అటువంటి కత్తిమీద సామును,అలవోకగా అధిగమించి కొన్ని వందల సేవా కార్యక్రమాలను నిర్వహించి, నూతన కమిటీకి స్ఫూర్తినిచ్చారు.

**సేవకునిలా మారి రోటరీ అధ్యక్షుని సేవలు....**

.రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిగ చలివేంద్రాలలో, సేవకునిలా మారి, ప్రతి రోజు, స్వయంగా మంచినీరు మజ్జిగ పంపిణీ చేసిన, సామాజిక సేవా భావం రోటరీ క్లబ్ చీరాల అధ్యక్షులు సురేష్ కే దక్కుతుంది. జూన్ నెలాఖరు లోగా ప్రస్తుత కమిటీ కాలపరిమితి ముగియనున్నందున, ఈ ఏడాది పొడవునా, రోటరీ నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తు తెచ్చుకోవాల్సిందే.మరియు రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్ , సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ,కోశాధికారి బాలగోపాల్ కుమార్,కార్యవర్గ సభ్యులు, అనునిత్యం అండగా నిలిచే ఆయా రంగాల ప్రముఖులైన రోటరీ సభ్యులు, తదితర ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందిద్దాం. నూతన రోటరీ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియ చేద్దాం..

## రోటరీ నూతనఅధ్యక్షులుగా డాక్టర్ ఐ.బాబూరావు, ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలిగా సుభాషిణి

### ప్రమాణ స్వీకారం చేయించిన కాబోయే డిస్ట్రిక్ట్ గవర్నర్




చీరాల, జూన్ 28, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల నూతన అధ్యక్షులుగా, అంబేద్కర్ ఐడియాలజీ ఫోరమ్ చైర్మన్, ప్రముఖ హృద్రోగ వైద్య నిపుణులు, డాక్టర్ ఇస్తర్ల.బాబూరావు, ఆయన సతీమణి సుభాషిణి ఇన్నర్ వీల్ క్లబ్ నూతన అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. రోటరీ కమ్యూనిటీ హాల్ లో,రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల మరియు ఇన్నర్ వీల్ క్లబ్ ల నూతన కార్యవర్గ సభ్యులతో, 2022-23 కాబోయే డిస్ట్రిక్ట్ గవర్నర్ తల్లా రాజశేఖరరెడ్డి చేతులమీదుగా, రోటరీ ప్రెసిడెంట్ గా డాక్టర్.ఇస్తర్ల బాబూరావు, సెక్రటరీగా చందలూరి బాల వెంకటేశ్వరరావు, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ గా ఇస్తర్ల సుభాషిణి, కార్యదర్శిగా జి.లలితకుమారిల చే, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కాబో యే డిస్ట్రిక్ట్ గవర్నర్ టి.రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ, ఇప్పటివరకు రోటరీక్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్ష, కార్యదర్శులైన దోగుపర్తి వెంకట సురేష్, పోలుదాసు రామకృష్ణ లు, రోటరీ సభ్యుల సమిష్టి సహకారం చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమన్నారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కొత్త టీమ్ వారు, ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, ఉచితముగా మందులు అందజేయాలని, అలాగే ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని,గ్రామంలో అవసరమైన మౌలికవసతులు ఏర్పాటుచేసేలా, తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ప్రస్తుత అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్,సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, యస్.యస్.లక్ష్మీ, రూపా దేవి, నళిని,కరణం శ్రీనివాసబాబు, పొద మురళీ, వలివేటి మురళీకృష్ణ, గుర్రం రాఘవరావు, రొటేరియన్స్, ఇన్నర్ వీల్ సభ్యులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) :విజయవాడ నగరంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అధిక ఫీజుల దోపిడీ అరికట్టాలని, గుర్తింపులేని పాఠశాలలు, మౌలిక వసతులులేని పలు కార్పొరేట్ విద్యా సంస్థలు దగ్గర శాంతియుతంగా ధర్నా కార్యక్రమం చేస్తుంటే విజయవాడ నగర పోలీసులు అత్యుత్సాహంతో ఏఐఎస్ఎఫ్ నాయకుల పై అక్రమ కేసులు బనాయించడం చాలా అన్యాయమని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రవికుమార్ అన్నారు. అక్రమంగా ఏఐఎస్ఎఫ్ నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో ఆలమూరు తాసిల్దార్ లక్ష్మీపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీకి అంతు లేకుండా పోతోందని, ఫీజుల దోపిడీ అరికట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకుల పై అక్రమ కేసులు బనాయించడం ఎంత వరకు సమంజసమని అన్నారు. రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొని రావాలని, జిల్లా వ్యాప్తంగా గుర్తింపులేని కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని, పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని, దీనిపై కార్పొరేట్ విద్యా సంస్థల దగ్గర ప్రత్యక్షంగా ఆందోళన కార్యక్రమాలకు జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అలాగే విజయవాడ నగర పోలీసులు విద్యార్థి నాయకులపై బనాయించిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలి లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని అన్నారు.

## పార్స్ ఏపీ స్టేట్ సెక్రెటరీగా కాగిత అచ్యుత్ పూలే గౌడ్ నియామకం



జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేడ్కర్ రాజ్యాధికారి సమితి (PARS) AP స్టేట్ సెక్రెటరీగా, కాగిత అచ్యుత్ పూలే గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె.శివభాగ్యారావు,IRS-vrs, కాగిత అచ్యుత్ పూలే గౌడ్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు ఏలూరు, మచిలీపట్నం పార్లమెంట్స్ పరిధిలో రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా వారి పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. కాగిత అచ్యుత్ పూలే గౌడ్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ ఏపీ ఎన్జీవో విభాగానికి సెక్రటరీగా ఎస్.తిరుపాల్ నియామకం



జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి (PARS) AP NGO విభాగానికి సెక్రటరీ గా , ఎస్.తిరుపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె.శివభాగ్యారావు,IRS-VRS, ఎస్.తిరుపాల్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు అనంతపూర్ మరియు హిందూపూర్ పరిధిలొ రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా వారి పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎస్.తిరుపాల్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పేదలకు సీఎం జగన్ అందించిన వరం.. అమ్మ ఒడి: ఎమ్మెల్యే కరణం బలరామ్



చీరాల, జూన్ 28, ప్రజాపాలన : అమ్మ ఒడి పేదలకు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అందించిన వరమని, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు.చీరాల పట్టణంలోని కేజీఎమ్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకుని,ఆయన చిత్రపటానికి, శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణ మూర్తి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అమ్మ ఒడి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పేద వర్గాల వారి పిల్లలు సైతం బాగా చదువు కోవాలని, చదివించేం దుకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, ఆర్థిక స్తోమత లేని వారి పిల్లలు సైతం చదువు కుని ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభం లో ఉన్నా, అమ్మలందరికి అమ్మ ఒడి అందించేలా సీఎం జగన్ పడుతున్న తపన ప్రశంసనీయమన్నారు.పేద విద్యార్థుల చదువు కొనసాగించడానికి, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందన్నారు. అలాగే పాఠశాలలో చేరిన మొదటిరోజే స్కూల్ బ్యాగ్,పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, గోరుముద్ద వంటివి అమలు చేయడంతో పాటు, పాఠశాలలో అత్యాధునిక వసతులను కల్పించిన ఘనత సీఎం కే చెందుతుందన్నారు. అమ్మ ఒడి చెక్కు ను అధికారులకు, ఉపాధ్యాయులకు అందజేశారు. తొలుత ఎమ్మెల్యే కరణం బలరామ్ ను, నిర్వాహకులు మర్యాద పూర్వకంగా, ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో వారితో పాటుగా, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,వార్డు ఇంచార్జ్ లు, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,విద్యార్థులు తల్లిదండ్రులు (అమ్మ ఒడి లబ్ధిదారులు) పాల్గొన్నారు.

## మాలేపాటి ఆధ్వర్యంలో తెదేపాలో చేరిక



కావలి జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి :కావలి రూరల్ మండలం అనేమడుగు పంచాయతీ నుండి వైకాపాను వీడి తెదేపాలో నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఆవుల రామకృష్ణ , ఉప్పాల వెంకట్రావు తుళ్లూరు మల్లిఖార్జున తదితర ముఖ్య నాయకులు పార్టీలో చేరారు.మాలేపాటి మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని ,సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట అనేమడుగు నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.

## హెలికాప్టర్ ప్రమాదంలో నలుగురు దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

ఈ హెలికాప్టర్ కూలిపోయింది. ప్రమాదం జరిగినప్పుడు హెలికాప్టర్‌లో ఆరుగురు ఓన్‌జీసీ అధికారులు ఉండగా.. ఒక కాంట్రాక్ట్ ఉద్యోగి, ఇద్దరు పైలట్లు ఉన్నారు. సమాచారం అందిన వెంటనే దగ్గరలోని కోస్ట్‌గార్డ్ షిప్ ఘటనా స్థలానికి చేరుకుందని, మరో షిప్ ముంబై తీరం నుంచి బయలుదేరిందని సమాచారం. అయితే ఈ ప్రమాదంలో నలుగురు మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. మరణించిన వారిలో ముగ్గురు ఓన్‌జీసీ అధికారులు కాగా, మరొకరు కాంట్రాక్ట్ ఉద్యోగి అని సమాచారం.

## పిల్లల భవిష్యత్తుపై నీలినీడలు..!

(మొదటి పేజీ తరువాయి)

సూడాన్, పాకిస్తాన్, యెమెన్‌లలో నివసిస్తున్నారు.సబ్-సహారా ఆఫ్రికాలోని పిల్లలు చదువునేర్వలేని స్థితితో తీవ్రంగా దెబ్బతిన్నారని లాభాపేక్షలేని సేవ్ ది చిల్డ్రన్ చేసిన మరొక నివేదిక తెలియజేసింది. శరణార్థుల కోసం ఏర్పాటైన యు.ఎన్ హై కమిషనర్ ఇటీవలి నివేదిక ప్రకారం 2019-2020లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శరణార్థుల కోసం సెకండరీ స్థాయి విద్య లో స్థూల నమోదు 34 శాతంగా ఉంది. మహమ్మారికి ముందు, సంక్షోభ ప్రభావిత పిల్లలలో 9 శాతం మంది మాత్రమే గణితంలో కనీస నైపుణ్యాన్ని సాధించారు. సంక్షోభం-ప్రభావిత పిల్లలలో 15 శాతం మంది మాత్రమే ప్రారంభ తరగతుల్లో చదవడంలో కనీస నైపుణ్యాన్ని సాధించారని విశ్లేషణలో తేలింది. కోవిడ్- 19 మహమ్మారి, ఉక్రెయిన్‌లో యుద్ధం కారణంగా పాఠశాలలు సుదీర్ఘకాలం మూసివేయడం వల్ల ప్రపంచ సంక్షోభం తీవ్ర మైందని నిపుణులు చెప్పారు. సంక్షోభ తీవ్రత, క్రియాత్మక ఇబ్బందులతో ఉన్న పిల్లలు, వేరే ప్రాంతాలకు తరలించబడిన కుటుంబాల పిల్లలు, బడి బయట వున్నవారి శాతం సంబంధించి అందుబాటులో ఉన్న డేటాను ప్రభావితం చేసే కొత్త పద్ధతిని తాజా అధ్యయనం ప్రతిపాదించింది.యూనిసెఫ్ బహుళ సూచిక క్లస్టర్ సర్వేలు, అంతర్జాతీయ గణితం, సైన్స్ అధ్యయన డేటా బేస్‌లో అభి వృద్ధి కోసం అంతర్జాతీయ విద్యార్థి అంచనా వివరాలు కూడా అత్యవసర పరిస్థితుల్లో బడి బయట ఉన్న పిల్లల సంఖ్యను, అలాగే నేర్చుకోని వారి సంఖ్యను అంచనా వేయడానికి ఉపయోగించాలి. అందువల్ల తక్షణ విద్యా మద్దతు అవసరమని రచయితలు సూచించారు. ఈ పద్ధతి యొక్క పరిమితి ఏమిటంటే ఇది ప్రధానంగా సంక్షోభం-ప్రభావిత వ్యక్తులుగా పరిగణించబడే వ్యక్తుల నిష్పత్తిని సరిగ్గా అంచనా వేయ డంపై ఆధారపడి ఉంటుంది. అనేక పెద్ద సంక్షోభ-ప్రభావిత దేశాలలో, మూడు నుంచి నాలుగు సంవత్స రాల వయస్సు గల పిల్లలకు, ప్రాథమిక పాఠశాలకు ముందు సంవత్స రంలో ఉన్నవారికి పాఠశాల వెలు పల రేట్ల డేటా అందుబాటులో లేదని నివేదిక పేర్కొంది.

## మాటల కంటే ..చేతలకే ప్రాధాన్యమిచ్చిన మేధావి పీవీ: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

తెలుగు వెలుగు పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆ బహుముఖ ప్రజ్ఞాశాలి దేశసేవను స్మరించుకుంటూ ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు టీడీపీ ఆఫీసులో పీవీ చిత్రపటానికి చంద్రబాబు పుష్పాంజలి ఘటించారు.

## బట్టా మోహనరావు సేవా దృక్పథం ప్రశంసనీయం: ప్రముఖ పారిశ్రామికవేత్త నరేంద్ర



చీరాల, జూన్ 28, ప్రజాపాలన : పేదలకు అన్నదానం, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, తదితర పలు సామాజిక సేవా కార్యక్రమా లు చేపడుతున్న, బట్టా మోహనరావు సేవా దృక్పథం ప్రశంసనీయమని, ప్రముఖ పారిశ్రామికవేత్త నరేంద్ర అన్నారు.చీరాల మండలం జాండ్ర పేట శివాలయంలో బట్టామోహనరావు,పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, పేదలకు అన్నదానం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ పారిశ్రామికవేత్త నరేంద్ర మాట్లాడుతూ, విశ్రాంత ఉపాధ్యాయులు బట్టా మోహనరావు, ట్రస్ట్ ద్వారా అన్నదానం ఇతర పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని, తమవంతు చేయూతను అందిస్తామన్నారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి నరేంద్రను, మర్యాద పూర్వకంగా ట్రస్ట్ ప్రతినిధులు సన్మానించారు.అనంతరం బట్టా మోహనరావు మాట్లాడుతూ, ఎంతో కాలంగా బట్టా మోహనరావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ తరపున అన్నదానం నిర్వహిస్తున్నామని, దాతలు కూడా సహకరిస్తున్నారని, చిలకలూరిపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నరేంద్ర స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని,వారికి ట్రస్ట్ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో బీ జె పీ నాయకులు భరణి, ఫైర్ మెన్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో 29న వైసీపీ ప్లీనరీ సమావేశం

కావలి జూన్ 28ప్రజాపాలన ప్రతినిధి:కావలి నియోజక వర్గ వైసీపీ ప్లీనరీ సమావేశం 29వ తేదీన ఆర్ ఎస్ ఆర్ కళ్యాణమండపం లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ సమావేశానికి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరు కావాలని కోరారు. ఎంపి నిధులు 70 లక్షలు విడుదల అయ్యాయని అభివృద్ధి పనులు చేపడతామని తెలియజేశారు. పట్టణంలోని మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డుకు 10 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. వీటితో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి అంబటి రాంబాబు, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పాల్గొంటారని తెలిపారు. ఆ

## సెర్ప్ విడుదల చేసిన 30 గ్రూపుల నిబంధనను ఎస్సీ కాలనీలకు మినహాయింపు ఇవ్వాలి



చిలకలూరిపేట: 27- జూన్( ప్రజా పాలన ప్రతినిధి): గుంటూరు స్పందన కార్యక్రమం లో దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో తుళ్లూరు మండలం పెద్ద పరిమి గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న డ్వాక్రా యానిమేటర్ గ్రూపులు 30 ఇకపోతే వేరే గ్రామైక్య సంఘంలో కలుపుతమని చేస్తామని దళిత బహుజన ఫ్రంట్ వారి దృష్టికి వచ్చినది అందువలన జాయింట్ కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కోరివి వినయ్ కుమార్ గారు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు ఎక్కువ దళిత ఎస్సీలు గ్రూపులుగా ఉన్నారు వారిపై కక్షపూరిత సాధింపు చర్యగా చూడకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు ఇటువంటి సర్కులర్ ప్రభుత్వం ముప్పై గ్రూపులో ప్రతి గ్రామంలో ఒక గ్రామైక్య సంఘానికి 30 గ్రూపులు లేకపోతే వేరే గ్రామైక్య సంఘంలో కల్పిస్తామని సర్కులర్ ను విడుదల చేశారు దీని వల్ల వేరే సామాజిక వర్గంతో దళిత ఎస్సీలు కలవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలు వస్తూ ఉంటాయి ఆ సమస్యలు కులపరమైన తగావులు దారి తీస్తూ ఉంటాయి అందువలన ఎస్సీ కాలనీ లకు మినహాయింపుగా సర్కులర్ ను మార్చి ఇవ్వాలని డి బిఎఫ్ నాయకులు కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్సీలను చిన్న చూపు చూడకుండా వారికి అండగా నిలవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు మహిళా సంఘాలు గ్రామస్తులు మరియు భూపతి సునీల్ కుమార్ చంద్రనాయక్ ప్రకాష్ గారు డి బి యఫ్ నాయకులు పాల్గొన్నారు

# దేవాలయానికి కరెంటు వేస్తుంటే అడ్డుకున్న దుర్మార్గులు తెలుగుదేశం నాయకులు: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట. జూన్ 28 . (ప్రజాపాలన ప్రతినిధి) :కేతముక్కల అగ్రహారంలో దేవాలయానికి కరెంటు వేస్తుంటే అడ్డుకున్న దుర్మార్గులు తెలుగుదేశం వారిని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం సాయంత్రం నరసరావుపేట మండలంలోని కేత ముక్కల అగ్రహారం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో గడప గడపకు వెళ్లి మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. రైతు సంఘాలతో, డ్వాక్రా అక్క చెల్లెమ్మలతో సమావేశమై జరుగుతున్న మేలును వివరించారు. ఇళ్ల పట్టాలు మంజూరైన వారికి



పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేతముక్కల అగ్రహారం గ్రామ సమస్య చెరువు సమస్యఅని వాటిని రీ సర్వే చేపిస్తున్న మని ప్రతి మనిషికి కొత్త సర్వే నెంబర్లు ఇచ్చి వారికి 50 లక్షల రూపాయలు మంజూరు చేశామని వారికి పట్టాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అగ్రహారంలో వాగుపై బ్రిడ్జి కొరకు జె జె ఎం ద్వారా 40 లక్షల రూపాయలు ఎమ్మెల్యే, ఎంపీ నిధుల నుండి కేటాయించి ప్రారంభిస్తామని తెలిపారు. 30 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, స్కూలు నాడు-నేడు కార్యక్రమం ద్వారా స్కూలు రీమోడలింగ్ చేశామని, ఐదు లక్షల వ్యయంతో సైడ్ కాలవలు నిర్మించామని తెలిపారు. గ్రామంలో ప్రార్థన మందిరానికి (చర్చి ) 17 లక్షల రూపాయలు మంజూరు చేసి నిర్మించామని తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని అమ్మవారి దేవస్థానానికి కరెంటు లేక ఇబ్బంది పడుతుంటే మూడు లక్షల 50 వేల తో కరెంటు ఏర్పాటు చేశామని ఆ కరెంటు స్తంభాలను వేయకుండా తెలుగుదేశం నాయకులు నీచమైన రాజకీయాలు చేసారని అయినా అభివృద్ధి ప్రధాన అంశంగా కరెంటు దేవాలయానికి వేయించామని తెలిపారు . గత ప్రభుత్వంలో గ్రామంలో అభివృద్ధి అనేది చేయలేదని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి అగ్రహారానికి ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించామని అమ్మ వడి, చేయూత, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారికి అందించామని తెలిపారు. గ్రామ ప్రజలు సంతోషంగా ఉన్నారని నా వల్ల మేలు జరిగితేనే ప్రతి కుటుంబం నాకు ఓటు వేయాలని ధైర్యంగా చెప్పిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో మూడు లక్షల 20 వేల మంది లబ్ధిదారులకు ఆరు కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు చేశామని గర్వంగా చెప్పుకుంటున్నామని తెలిపారు. రానున్న ఎన్నికలలో ప్రజలందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైయస్ జగన్ సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎన్ని సమస్యలు వచ్చినా అనుకున్న ప్రకారం సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని అన్నారు . ఈ కార్యక్రమంలో కేతమ్మక్కల అగ్రహారం గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దళిత బహుజన మైనార్టీల పైన జరిగిన దాడులపై చర్చ



చిలకలూరిపేట: 28-జూన్( ప్రజా పాలన ప్రతినిధి): అంటరానితనం నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి చార్వాక గారు పల్నాడు జిల్లా హెడ్ కోటర్ నరసరావుపేట నందు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో దళిత నాయకులు కుల సంఘ నాయకులందరు పాల్గొని రానున్న జులై 9 వ తారీఖున అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి దళితులపై జరుగుతున్నటువంటి దాడులు మరియు రాష్ట్రంలో జరుగుతున్న మహిళలపై అత్యాచారాలు అన్యాయాలను మరియు కుల వివక్ష తో క్రిస్టియన్ మైనార్టీలపై జరుగుతున్నటువంటి దాడులను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై అక్రమాలపై చర్చించుకుని రానున్న ఎన్నికల్లో ఎలా ఈ తప్పుడు ప్రభుత్వాన్ని ఎదుర్కోవాలని ఉద్దేశంతో సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చార్వాకర్ మరియు విజయకుమార్ గారు కరీముల్లా గారు అడప మోహన్ గారు చంద్రం గారు నేలం యేసురాజు గారు అది బాబు గారు ఆనంద్ గారు కత్తి అరుణ్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు

## 'అమ్మఒడి 'పచ్చి మోసం

**తీవ్రంగా ఖండించిన రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్**



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి :సీఎం జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తూ ఇంట్లో ఉన్న ప్రతి విద్యార్థిని , విద్యార్థులకు సంవత్సరానికి పదిహేను వేల రూపాయల చొప్పున ఐదు సంవత్సరాలు ప్రతి జనవరి నెలలో వేస్తానని హామీ ఇస్తే ఆయన మాటలు నమ్మి ఏపీ ప్రజలు ఓట్లు వేసి అధికారం కట్టబెట్టారు . మరి ఇప్పుడు చూస్తే ఇంట్లో చాలా మంది చదువుకునే స్టూడెంట్స్ ఉన్నా కేవలం ఒక్కరికి మాత్రమే అమ్మఒడి వర్తించేలా చేశారు. 15 వేల రూపాయల కు బదులు పాఠశాల అభివృద్ధి పనులు అందులో 1000 రూపాయలు తగ్గించి 14 వేల రూపాయల చొప్పున రెండు సంవత్సరాలు ఇచ్చారు. ఇప్పుడు ఒక వెయ్యి రూపాయలు తగ్గించి అంటే 15 వేల రూపాయలుకు 13 వేల రూపాయలు మాత్రమే తల్లులు ఖాతాలో వేస్తున్నారు .జనవరిలో తల్లులు ఖాతాలో వెయ్యవలసిన సొమ్ము ఆరు నెలలు నిలుపుదల చేసి జూన్ నెలలో వేశారంటే... ఈ లెక్కన ఐదు సంవత్సరాల కు బదులు నాలుగు సంవత్సరాలు మాత్రమే వేసి ఒక సంవత్సరం అమ్మ ఒడికి పంగ నామం పెట్టారు. హాజరు మరియు ఇతర కారణాలు చూపిస్తూ లక్షా ఇరవై వేల మంది స్టూడెంట్స్ అమ్మ ఒడి సొమ్ము రద్దు పరిచారు. కరోనా కారణంతో పాఠశాలలకు సెలవులు ఇచ్చింది ఈ ప్రభుత్వమే ..ఆ సమయంలో స్టూడెంట్స్ పాఠశాలలకు వెళ్ళలేదు తిరిగి హాజరు శాతం వంకతో కొందరికి ఇచ్చి మరి కొందరి నిరుపేద కుటుంబ విద్యార్థిని, విద్యార్థులను ఈ వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ మోహన్ రెడ్డి పచ్చి మోసం చేశారని... మీ మోస పూరిత పరిపాలన ఆంధ్ర ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెపుతారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్ హె చ్చరించారు.

## నూతన అంబులెన్స్ ను వర్చువల్గా ప్రారంభించిన డి ఎం అండ్ హెచ్ ఓ



మచిలీపట్నం టౌన్: జూన్ 28, ప్రజాపాలన : కృష్ణా జిల్లా మచిలీపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయము పక్కన ఉన్న సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఆవరణలో మంగళవారం ఉదయం 10 గంటలకు రాజ్యసభ సభ్యులు సురేష్ ప్రభు ఎంపి నిధులతో కొనుగోలు చేసిన నూతన అంబులెన్స్ ను వర్చువల్గా ప్రారంభోత్సవము చేయగా, ఆ తదుపరి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి చేతుల మీదగా జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వై. శ్రీలత మరియు యు.పి.ఏఓ డాక్టర్ వంశీకృష్ణ, డ్రగ్ స్టోర్ మాలతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న అమ్మ ఒడి కార్యక్రమం




బాపట్ల జిల్లా ప్రజా పాలన ప్రతినిధి: కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం లో జగనన్న అమ్మ ఒడి కార్యక్రమం మీద జరిగిన సభలో ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు పాల్గొని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాటలో తీర్చి దిద్దుటకు తీసుకు వచ్చిన సంక్షేమ పథకాలు గురించి గ్రామంలోని ప్రజలకు వివరించి గ్రామంలోని అమ్మ ఒడి లబ్దిదారులు అయిన తల్లి తండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక్క నల్లమోతు వారి పాలెం గ్రామం లోనే షుమారు 70 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలలో పది లక్షల యాభై వేల రూపాయలు జమ జేసినటువంటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారి కి గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా క్రమం తప్పకుండా తమ పిల్లలను పాఠశాల కు పంపి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ ఇంఛార్జి కుంటా రత్న బాబు, విద్యా కమిటీ చైర్మన్ లు గణేష్, పరమేశ్వరావు, పనసాల సంధ్య, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, వైసీపీ నాయకులు సూరాగాని దుర్గ ప్రసాద్, తాండ్ర శ్రీనివాసరావు, మందపాటి పాపారావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు ఇవ్వాలి

**ఏపీ రైతు సంఘం ధర్నా-రాస్తారోకో**



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి జూన్ 28 :వారం రోజుల్లో బ్యాంకు ఖాతాలోకి డబ్బులు పడకపోతే గోకవరం మండలం లో పంట విరామంఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ జ్యోతి రాజు, చింతల రామకృష్ణ వెల్లడి రబీ సీజన్లో ఈ క్రాఫ్ట్ వ్యవసాయ విధానం ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన దాన్యం డబ్బులు 21 రోజుల్లో ఇస్తామని చెప్పి, ఇప్పటికీ ఇవ్వకపోవడంపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోకవరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. అంతకు ముందు దేవి సెంటర్ లో అర్ధ గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కన్వీనర్ కె జ్యోతిరాజు ,గోకవరం రైతు నాయకులు చింతల రామకృష్ణ మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే జగన్ ప్రభుత్వం ఇప్పటికీ రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నదని వారు విమర్శించారు. ప్రభుత్వం 21 రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తామని చెప్పి అరవై ఒక్క రోజులు గడుస్తున్నా ఎప్పటికీ డబ్బులు మంజూరు చేయలేదని వారు విమర్శించారు. కోనసీమ జిల్లాలో రైతుల ఖాతాల్లోకి డబ్బులు వేసిన ప్రభుత్వం తూర్పుగోదావరి జిల్లా రైతుల పట్ల నిర్లక్ష్యం ఎందుకు వ్యవహరిస్తోందని వారు అన్నారు. రబీ సీజన్లో మొక్కజొన్న వేసుకున్న రైతులకు కల్తీ విత్తనాలు సరఫరా చేస్తోందన్నారు. ఎకరానికి నాలుగు టన్నులు రావలసిన మొక్కజొన్న అరటి పండ్లు మాత్రమే దిగుమతి అయిందనే ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరిగిందని వారు అన్నారు డబ్బులు రాకపోతే పంట విరామం ప్రకటిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటిపాక మధు, గంగి రమణ, భగవాన్, గంట బుల్లి వెంకటేష్ కాపు, బొరుసు రాంబాబు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్పీ మీ రవి శంకర్ రెడ్డిని సన్మానించిన సచివాలయ ఉద్యోగులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట.జూన్ 28.(ప్రజాపాలన ప్రతినిధి) :పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ కి సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ప్రొబేషన్ పూర్తియైన సందర్భంగా ఎస్పీ ని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయములో మర్యాదపూర్వకముగా కలసి,దుస్సాలువాతో సత్కరించిన పల్నాడు జిల్లా సచివాలయ ఉద్యోగులు. తమ ప్రొబేషన్ పూర్తియైనట్లు నిర్ధారించిన ధ్రువపత్రాన్ని ఎస్పీ కి అందిస్తూ,కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగులు. ప్రొబేషన్ పూర్తిచేసుకున్న ఉ ద్యోగులకు శుభాకాంక్షలు తెలిపి, ప్రజలకు నాణ్యమైన సేవలు నిర్భయంగా,నిష్పక్షపాతంగా అందించాలని సూచించిన ఎస్పీ. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మంచినీరు



పెనుగంచిప్రోలు జూన్ 28 ప్రజా పాలన ప్రతినిధి:గ్రా మీణ ప్రాంతాల ప్రజలు తాగునీటి సమస్య తీర్చేం దు కు మంచినీటి ట్యాంకులను నిర్మించి బోరుబావులను విద్యుత్ మోటార్ల సాయంతో పైపుల ద్వారా ట్యాంకు లకు నీటి సరఫరా చేస్తుంది అయితే సంబంధిత అధి కారులు నిర్లక్ష్యం వల్ల, శివాపురం గ్రామానికి వెళ్లే పైప్ లైన్ అనిగండ్లపాడు గ్రామ శివారు కూచివాగు వద్ద పై ప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతుంది, దీనిని ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పగిలి న పైపులైనుకు మరమ్మతులు చేయాలని గ్రామ ప్రజ లు కోరుకుంటున్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 29, జూన్ 2022

## ఫిరాయింపులను ప్రతిఘటించాలి

గెలవడం... గెలవలేకపోతే విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను కొనుగోలు చేసైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం... ఇదీ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సూత్రం. 2014 తర్వాత దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చడమే కేంద్రం పనిగా పెట్టుకుంది. దీనికోసం ఈడీ, సీబీఐ, ఐటీలను విపక్ష పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలపై ఉసిగొల్పడం... వారిని నయానో భయానో పార్టీలో చేర్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. తాజాగా మహారాష్ట్ర సంక్షోభం పరిశీలిస్తే... శివసేన పార్టీని చీల్చడంలో బీజేపీ సఫలీకృతమయింది. ఇటీవల జరిగిన రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే... 'మా వద్ద ఈడీ ఉంటే... మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా మాకే ఓటు వేసేవాడు' అని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ చేసిన ప్రకటన వాస్తవం. మహారాష్ట్రలో శివసేనకు 55 మంది ఎమ్మెల్యేలు ఉండగా, అందులో 13 మందిపై ఈడీ దృష్టి సారించిందని గతంలోనే సంజయ్ రౌత్ ప్రకటించారు. ఆయన వ్యక్తం చేసిన అనుమానాలను బలపర్చుతూ ఈడీ వేట నుంచి తప్పించుకోవడానికి ఆ పార్టీ శాసనసభాపక్ష నేత ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటును లేవదీశారు. షిండేతో సహా ఉన్న 13 మంది ఎమ్మెల్యేలూ వందల కోట్లు వెనకేసుకున్నవారే. ఇందులో బీజేపీ ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు కూడబెట్టుకున్న సంపాదన కూడా ఉంది. దేశంలో ఏ పార్టీ వారైనా బీజేపీతో ఉన్నంతవరకు, బీజేపీని సమర్థించినంతవరకు ఆ సంపాదన సక్రమంగానే కనిపిస్తుంది, బీజేపీకి దూరం కాగానే అక్రమంగా మారుతోంది. అయితే శివసేన నేతృత్వంలోని మహావికాస్ ఆఘాడీ (ఎంవీఏ) ప్రభుత్వాన్ని కూల్చడానికి బీజేపీ ప్రతీ ఆయుధాన్ని ప్రయోగించింది. ఆ పార్టీ ప్రభుత్వంలోని మాజీ హోంమంత్రి అనిల్ దేశ్‌ముఖ్, నవాబ్ మాలిక్‌లను ఈడీ కేసులతో జైలులో పెట్టింది. చివరికి రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేయడానికి అవకాశం లేకుండా చేసింది. 2014 తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ... దేశ సంపదను కార్పొరేట్లకు హమారే దోనో (అంబానీ, ఆదానీ)లకు పంచడం ద్వారా వారిని ప్రపంచ కుబేరులుగా చేయడంలో సఫలీకృతమయింది. అదే సమయంలో ప్రజాస్వామ్య విలువలను నామరూపాల్లేకుండా చేయడంలోనూ విజయం సాధించింది. ఇదే క్రమంలో దేశంలో ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాలను కార్పొరేట్ల ద్వారా సమకూరిన డబ్బులు, అధికారం ద్వారా ఆధీనంలోకి వచ్చిన సంస్థ (ఈడీ, సీబీఐ, ఐటీ)లను వినియోగించడం ద్వారా కుప్పకూల్చుతున్న బీజేపీ, మాజీ ప్రధాని వాజపేయి ఆచరించిన సిద్ధాంతాలను పాటించే పరిస్థితుల్లో లేదు. 'అధికారం కోసం పార్టీలను చీల్చి... ఏర్పడే ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించను' అని 1999 ఏప్రిల్‌లో ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి పార్లమెంట్ సాక్షిగా చేసిన ప్రకటన దేశంలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది. ఒకే ఒక్క ఎంపీ తక్కువైనప్పటికీ అడ్డదారుల్లో ఎంపీలను కొనుగోలు చేయడం వంటి దౌర్భాగ్యపు పనులు చేయకుండా ఆయన అధికారాన్ని వదిలేసుకున్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అశేష ప్రజాదరణతో గెలిచిన వాజపేయి ప్రభుత్వం 1999–2004 దాకా అధికారంలో ఉంది. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మత ఉద్రిక్తతలను 2014 తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ పెంచింది. సమాజాన్ని విజయవంతంగా చీల్చడంలో సఫలీకృతమయింది. ఒకవైపు అతివాదాన్ని పోషించి ప్రజల హృదయాలను విషపూరితం చేయడం... కలుషితం చేయడం... దానికి ప్రసార, ప్రచురణ మాధ్యమాలను బలంగా వాడుకోవడం... ఈ భావోద్వేగాలు రెచ్చగొడుతూనే దేశం 70 ఏళ్లుగా నిర్మించుకున్న సంస్థలన్నీ ముక్కలు ముక్కలు చేసి... అమ్మడం... దేశ సంపదను అదానీ, అంబానీ గుప్పిట్లో పెట్టడమే పనిగా పెట్టుకుంది. దేశంలో బలం ఉన్న చోట ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం... బలం లేని చోట కేంద్ర సంస్థలు (ఈడీ, సీబీఐ, ఐటీ)లను ఉసిగొల్పి... విపక్ష ప్రభుత్వాలను కూలగొట్టడమే ఎజెండాగా చేసుకుంది. కాంగ్రెస్ ముక్త్ భారత పేరిట ప్రధానంగా దేశంలో కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలను కూలగొట్టడంలో ఈడీ, సీబీఐ, ఐటీ సహకారం బలంగా ఉంది. ఈ సంస్థలన్నీ 2014 తర్వాత బీజేపీ అనుబంధ విభాగాలుగా మారినట్లు తేటతెల్లమవుతుంది. దేశంలోని ప్రజాస్వామిక ప్రభుత్వాలను నేలమట్టం చేయడంలో ఈ సంస్థల పాత్ర కీలకం. 2014లో అరుణాచల్‌ప్రదేశ్ శాసనసభలోని 60 స్థానాలకు గాను జరిగిన ఎన్నికల్లో 42 చోట్ల కాంగ్రెస్ గెలుపొంది... ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా... 2016లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఫెమాఖండు నేతృత్వంలో 41 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీకి చెందిన కూటమిలో చేరారు. ఆ తర్వాత 2015లో బిహార్ శాసనసభ ఎన్నికల్లో నితీశ్ కుమార్ నేతృత్వంలో జేడీయూ, ఆర్జేడీ, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు కాగా... ఆ కూటమిలో చీలికను తేవడం ద్వారా 2017లో జేడీయూతో కలిసి, బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 2018 మధ్యప్రదేశ్ ఎన్నికల్లో కమల్‌నాథ్ నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చింది. 2017 మణిపూర్ ఎన్నికల్లో 60 స్థానాలకు గాను కాంగ్రెస్ 28 చోట్ల గెలువగా, కేవలం 21 స్థానాల్లో గెలిచిన బీజేపీ, గవర్నర్ బలంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇక 2017లో గోవాలో జరిగిన ఎన్నికల్లో 40 స్థానాలకు 17 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోగా, 13 స్థానాల్లోనే గెలిచిన బీజేపీ, గవర్నర్ వ్యవస్థతో అందిన సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇక 2018 ఎన్నికల్లో కర్ణాటకలో జేడీఎస్–కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగా... ఫిరాయింపులతో 2019లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. 2016లో ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడంలో బీజేపీ సఫలీకృతమయింది. కాంగ్రెస్ బలంగా ఉన్నచోట ప్రాంతీయ పక్షాలతో ఫిరాయింపులను ప్రోత్సహించడంలో బీజేపీ విజయం సాధించింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని నామరూపాల్లేకుండా చేయడానికి టీఆర్ఎస్‌కు రహస్యంగా సహకారం అందించింది బీజేపీయే. వైసీపీ ఏపీలో బీజేపీ అనుబంధ విభాగంగా మారింది. ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి తీరు చూస్తే, ఆయన బీజేపీ సభ్యుడా లేక వైసీపీ సభ్యుడా అనే అనుమానం రాక తప్పదు. 2014 నుంచి 2018 దాకా టీడీపీ ఎన్‌డిఏలో భాగస్వామిగా ఉన్నప్పటికీ బీజేపీ వద్ద కాళ్లావేళ్లా పడిన దాఖలాల్లేవు. వైసీపీ బీజేపీ భాగస్వామి కానప్పటికీ అంబానీ అనుచరుడు పరిమళ్ నత్వానీని రాజ్యసభకు పంపించింది. ఏపీలోని పోర్టులు, విద్యుత్ సంస్థలను అదానీకి అప్పగించడంలో వైసీపీ సఫలీకృతమయింది. ఇక ఒడిషాలో బిజూ జనతాదళ్ జాతీయస్థాయిలో ప్రభావితం చేసే అన్ని నిర్ణయాల్లోనూ బీజేపీవైపే ఉంది. ఆ పార్టీ ఒడిషాలో కాంగ్రెస్‌ను బలహీనపరిచి... బీజేపీకి ప్రాణం పోసే పని చేసింది. తాజాగా మహారాష్ట్ర సంక్షోభం పరిశీలిస్తే... ఫిరాయింపుల వెనుక బీజేపీ బలమైన శక్తిగా, ఆ పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్న ఈడీ పాత్ర కీలకంగా ఉంది. విలువలు వదిలేసి... నైతికంగా దిగజారిన బీజేపీ, దేశంలో ప్రజాస్వామిక ప్రభుత్వాలను కూల్చడం వెనుక ప్రధాన కారణం దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడం, అతివాద హిందూత్వ ఎజెండా అమలుతో ప్రజలను రెచ్చగొట్టడమే. ఇటువంటి ప్రమాదకర బీజేపీ ఎజెండాకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలన్నీ ఒక్కటి కావాల్సిన అవసరం మరోమారు ఏర్పడింది. బీజేపీ ఎజెండాను ఓడించకపోతే దేశం ముక్కలు అయ్యే ప్రమాదం ఉంది. ప్రగతిశీల శక్తులు సంఘటితం కాకపోతే దేశం ప్రమాదంలో పడటం ఖాయం.

# మరో సువర్ణ ఘట్టం ముర్ము భారతం



భారత సార్వభౌమాధినేతగా ఒక ఆదివాసీ మహిళ చరిత్ర కెక్కనున్నారు. 2022 జూలై 25న 15వ భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయం ఆ రోజున ప్రారంభం కానున్నది. ద్రౌపది ముర్ము ఆదివాసీల్లో సంతాలీ తెగకు చెందినవారు. నిత్యపేదరికంలోనూ, ఫీజులు కట్టలేని స్థితిలో, సామాజిక సంక్షేమ హాస్టళ్లలో ఉండి చదువుకుంటూ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యాధికురాలు. ఆమెను ఎవరూ చేయిపట్టి నడిపించలేదు. తండ్రి, ఇద్దరు సోదరులు చదువుకున్నవారు కూడా కాదు. వివాహమైన తర్వాత కూడా భర్తను ఒప్పించి ఆమె సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. టీచర్‌గా ఉద్యోగం చేశారు. మంచి టీచర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఆమె బోధించిన సబ్జెక్ట్‌లో విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకునేవారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. భారతీయ జనతా పార్టీ ఒకప్పుడు బలంగా లేని ఒడిషాలో ఆ పార్టీని నేటి స్థితికి తీసుకువచ్చిన వారిలో ఆమె అగ్రగణ్యురాలు. కౌన్సిలర్‌గా రెండుసార్లు పోటీ చేసి విజయం సాధించారు. రెండుసార్లు శాసన సభకు ఎన్నికయ్యారు. 9 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఉత్తమ శాసన సభ్యురాలిగా పురస్కారం పొందారు. ఒడిషాలో నాలుగు మంత్రిత్వ శాఖల్ని సమర్థంగా నిర్వహించారు. భర్త, ఇద్దరు కుమారులను కోల్పోయి కృంగిపోయినా కోలుకుని తిరిగి ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. ఆధ్యాత్మికత, ప్రజాసేవా తత్పరతే ఆమెకు సాంత్వన చేకూర్చాయి. జీవితంలో పదవుల కన్నా ప్రమాణాలు శాశ్వతమన్న ఒక ఉన్నత స్థాయి ఆలోచనా విధానాన్ని ద్రౌపది ముర్ము ఏర్పర్చుకున్నారు. ఏనాడూ ఆమె పదవులకోసం వెంపర్లాడలేదు. ఢిల్లీ వచ్చి నేతలను కలుసుకుని తనకు ఫలానా పదవి ఇవ్వమని కోరుకోలేదు. అయితే ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కాని, ఆయన సారథ్యంలో పనిచేసే వారికి గానీ నాయకుల గుణగణాలను గురించి ఎవరూ చెప్పనవసరం లేదు. మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా పార్టీ ప్రయోజనాలు, సమాజంలో నేతల ప్రాధాన్యత, వివిధ వర్గాలకు కల్పించాల్సిన ప్రాధాన్యం దృష్ట్యా దీర్ఘకాలిక దృష్టిలో యోచించి తీసుకుంటారు. ఎక్కడో ఒడిషాలో తనకు లభించిన పదవికి న్యాయం చేస్తూ పార్టీకోసం పనిచేస్తున్న ద్రౌపది ముర్మువంటి ఆదివాసీ మహిళ గురించి ఆయన ఏనాడో ఆలోచించారు. తాను అధికారంలోకి రాగానే 2015లో ఆమెను జార?ండ్ గవర్నర్‌గా నియమించారు. గత ఏడాది ముర్ము పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత ఆమెను పార్టీలో ఏ పదవిలోనూ నియమించలేదు. సరిగ్గా ఏడాది తర్వాత ఆమె పేరును భారత రాజ్యాంగంలో అత్యంత ఉన్నతమైన రాష్ట్రపతి పదవికి పరిగణనలోకి తీసుకున్నారు. దేశంలో విస్మృత వర్గాలకు న్యాయం జరగదేమో అనుకుంటున్న సమయంలో ఆ వర్గాలకు చెందిన ఒక మహిళకు ఈ అత్యున్నత పదవి కల్పించడం ఒక అసాధారణమైన నిర్ణయం. సమాజంలో అట్టడుగు వర్గాలకు న్యాయం చేయాలన్న దీనదయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాన్ని ఔదలదాల్చిన నాయకుడు ప్రధాని మోదీ. ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా ఎంపిక చేయడం ద్వారా ప్రపంచానికి ఆయన ఒక సందేశం పంపారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో ఆదివాసీలు సైతం స్వయం కృషితో ఉన్నత స్థాయికి ఎదిగే వాతావరణం ఉన్నదనే సత్యాన్ని ప్రపంచ ప్రజలకు ఆయన నిరూపించారు. ద్రౌపది ముర్ముకు ముందు దళిత నేత అయిన రాంనాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా ఎంచుకున్నప్పుడు కూడా మోదీ ఇదే విధంగా ఆలోచించారు. దళితుల్లో అత్యంత వెనుకబడిన, సమాజంలో అస్పృశ్యులుగా పరిగణించే కోరిలకు చెందిన రాంనాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా నియమించడంలో మోదీ ప్రధాన పాత్ర పోషించారు. జీవితంలో ఎన్నో మెట్లు అతికష్టమ్మీద పైకి ఎక్కి న్యాయశాస్త్రం చదివి, సుప్రీంకోర్టులో ప్రాక్టీసు చేస్తూనే బిజెపి పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న కోవింద్ ఆయన దృష్టిలో ఉన్నారు. బిజెపి అప్పటికే ఆయనను రెండుసార్లు రాజ్యసభకు పంపింది. మోదీ కేంద్రంలో పగ్గాలు చేపట్టగానే రాంనాథ్ కోవింద్‌ను బిహార్ గవర్నర్‌గా నియమించారు. ఆ తర్వాత రాష్ట్రపతి పదవికి ఆయన పేరును ప్రతిపాదించారు. మోదీ తీసుకున్న ఈ నిర్ణయం ఉత్తరప్రదేశ్‌లోనూ, దేశంలోనూ దళితుల్లోనూ, దళితుల్లో ఇంకా అట్టడుగు స్థాయిలో ఉంటూ అనేక అవమానాలకు గురవుతున్న వారిలో కలకలం రేపింది. రాజకీయాలంటే ఓటు బ్యాంకులని, కులతత్వ పార్టీలని నెలకొన్న అభిప్రాయం వారిలో దూరమైంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న వెంకయ్యనాయుడు అత్యంత ప్రతిభావంతుడైన నాయకుడనడంలో సందేహం లేదు. అందుకే పార్టీ ఆయనకు అన్ని విధాలా అంచెలంచెలుగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించింది. ఎమ్మెల్యే నుంచి కేంద్రమంత్రి దాకా ఎదిగారు. ఆద్వాణీ, వాజపేయి సభలకు పోస్టర్లు వేసిన స్థాయి నుంచి వారి మధ్యన కూర్చునే పార్టీ జాతీయ అధ్యక్షుడి వరకూ ఆయనకు అనేక పార్టీ పదవుల్లో అవకాశం లభించింది. వాజపేయి హయాంలో గ్రామీణాభివృద్ధి మంత్రిగా ఉండి గ్రామీణ సడక్ యోజనకు రూపకల్పన చేశారు. మోదీ హయాంలో పట్టణాభివృద్ధి, పేదరిక నిర్మూలన, గృహ నిర్మాణం, సమాచార ప్రసార శాఖల్లో కేబినెట్ మంత్రిగా ఉన్నారు. బిజెపిలో ఏ నాయకుడికీ దక్కని విధంగా ఆయనను నాలుగుసార్లు ఇతర రాష్ట్రాల నుంచి రాజ్యసభకు ఎన్నుకున్నారు. చివరకు దేశంలో రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవి అయిన ఉపరాష్ట్రపతి పదవిని కల్పించారు. రాజ్యసభ చైర్మన్‌గా ఆయన తన సమర్థతను నిరూపించుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి వెంకయ్య సన్నిహితుడే. అయితే రాష్ట్రపతి పదవి విషయంలో మోదీ తన వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, అభిమానాలకు అతీతంగా, సమాజ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించి ఆదివాసీలకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని వెంకయ్య నాయుడు సైతం హర్షించారు. ద్రౌపది ముర్మును సాదరంగా ఇంటికి ఆహ్వానించి ఆమెను మనసారా అభినందించారు. దేశ రాజకీయాల్లో వెంకయ్య ఒక విశిష్టమైన వ్యక్తి. పార్టీ ఉనికిలో లేనప్పుడు కూడా ఆయన వక్తగా, అధికార ప్రతినిధిగా, సమర్థుడైన నిర్వాహకుడుగా పేరుతెచ్చుకోవడం నాకు అనుభవం ఉన్నది. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడుగా ప్రతిపక్షాలను చీల్చిచెండాడిన వెంకయ్య అనేక సార్లు తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. తన స్వంత రాష్ట్ర ప్రయోజనాలను ఆయన ఏనాడూ విస్మరించలేదు. రాష్ట్ర విభజన సమయంలో ఆయన రాజ్యసభలో అరివీర భయంకరుడుగా పోరాడి అనేక ప్రయోజనాలు సాధించారు. ఇవాళ లక్షల కోట్ల కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే దాని వెనుక వెంకయ్య నిర్విరామ కృషి ఉందనే విషయాన్ని ఎవరూ కాదనలేరు. కాల ప్రవాహంలో వాజపేయి, ఆద్వాణీ, ప్రమోద్ మహాజన్, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి హేమాహేమీలు కొట్టుకు పోకుండా తట్టుకుని రాజకీయాల్లో తమ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకుని పార్టీకి మూల స్తంభాలుగా నిలిచారు. వెంకయ్య నాయుడు కూడా వారితో పాటు సమకాలీన భారత చరిత్రలో తనదైన ఘట్టాన్ని లిఖించారని సగర్వంగా చెప్పుకోవచ్చు.

# తుపాకి నీడలో అమెరికా

ఇంకా నాగరిక విలువలూ, ప్రజాస్వామిక విలువలూ పూర్తిగా వికసించని మూడు శతాబ్దాలనాడు అంటిన తుపాకి సంస్కృతి చీడను అమెరికా సమాజం ఇప్పటికీ వదుల్చుకోలేకపోతున్నదని గురువారం అక్కడ జరిగిన రెండు భిన్న పరిణామాలు వెల్లడిస్తున్నాయి. ఈమధ్యకాలంలో వరసగా టెక్సాస్, న్యూయార్క్, కాలిఫోర్నియా తదితర ప్రాంతాల్లో ఉన్మాదుల తుపాకి గుళ్లకు పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయాక అమెరికన్ కాంగ్రెస్ ఈ సంస్కృతిని నియంత్రించడానికి నడుం బిగించింది. తుపాకి పరిశ్రమల లాబీకి అండదండలందించే రిపబ్లికన్ పార్టీకి చెందిన సెనెటర్లను సైతం ఈ ఉదంతాలు పునరాలోచింపజేసిన పర్యవసానంగా గురువారం రాత్రి సెనేట్ 65–33 వోట్ల తేడాతో తుపాకుల లభ్యతను కఠినం చేసే బిల్లును ఆమోదించింది. అదే రోజు మధ్యాహ్నం తుపాకి నియంత్రణకు న్యూయర్క్ రాష్ట్రం 109 ఏళ్లక్రితం తీసుకొచ్చిన చట్టం చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. బహిరంగ ప్రదేశాల్లో మారణాయుధాలు ధరించి తిరగడం అమెరికన్ పౌరుల హక్కని తేల్చిచెప్పింది. ఈ తీర్పు ఇంగిత జ్ఞానానికీ, రాజ్యాంగ విలువలకూ గొడ్డలిపెట్టని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సరిగానే వ్యాఖ్యానించారు. ఈమధ్య బఫెలోలో జరిగిన హత్యాకాండకు పదిమంది పౌరులు బలయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా తుపాకుల బెడదను మరింత పెంచగల ఈ తీర్పునివ్వడానికి న్యాయమూర్తులు వెనకాడలేదు. వాస్తవానికి న్యూయార్క్ తుపాకి నియంత్రణ చట్టం అంత కఠినమైనదేమీ కాదు. మారణాయుధాలు దగ్గర ఉంచుకుంటామనేవారు అందుకు గల కారణాలు వివరించాలి. అవి సంతృప్తికరమైతే లైసెన్సు మంజూరు చేస్తారు. కానీ ఇలా షరతు విధించడం పౌరుల హక్కులను హరించడమే అంటున్నది సుప్రీంకోర్టు. గడపదాటి బయటి కెళ్లే ప్రతి ఒక్కరివద్దా ఆత్మరక్షణ కోసం మారణాయుధం ఉండాల్సిందేనని చెబుతున్నది. అందుకు రెండో రాజ్యాంగ సవరణను చూపుతున్నా దాన్ని న్యాయమూర్తులు సక్రమంగా అవగాహన చేసుకోలేదన్నది న్యాయ కోవిదుల వాదన. వరదలూ, తుపానులూ, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల ముందు ఎటూ మనిషి నిస్స హాయంగా తలవంచక తప్పడంలేదు. అమెరికాలో తుపాకి సంస్కృతి కూడా ఈమాదిరి వైపరీత్యం గానే పరిణమించింది. మొత్తం 19 రాష్ట్రాలు, వాషింగ్టన్‌లలో ఏదోమేరకు తుపాకి నియంత్రణ చట్టాలున్నాయి. కానీ అవి పెద్దగా అక్కరకు వచ్చిన దాఖలాలు లేవు. అయినా కూడా రాలిపడుతున్న అమాయక ప్రాణాలకు కాదు... ఉన్మాదుల హక్కుకే విలువ అధికమన్నట్టు వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో న్యూయార్క్‌లోనూ, అదే మాదిరి చట్టాలు అమల్లో ఉన్న కాలిఫోర్నియా, హవాయి, మసాచూసెట్స్, న్యూజెర్సీ తదితర రాష్ట్రాల్లోనూ మారణా యుధాలు విచ్చలవిడిగా పెరిగే ప్రమాదం ఉంటుంది. తాజాగా అమెరికన్ సెనేట్ ఆమోదించిన బిల్లు కూడా ఏమంత సమర్థవంతమైనది కాదు. అది డెమొక్రాట్లు ఆశించిన స్థాయి బిల్లు కాదు. రిపబ్లికన్‌లలో కొందరి ఆమోదమైనా పొందడం కోసం డెమొక్రాట్లు రాజీ పడి చేసిన మార్పుల పర్యవసానంగా రూపొందిన బిల్లు. మరో వారం పదిరోజుల్లో డెమొక్రాట్ల ప్రాబల్యం అధికంగా ఉన్న ప్రతినిధుల సభలో ఈ బిల్లు ఆమోదం పొందితే చట్టమవుతుంది. అయితే సుప్రీంకోర్టు తాజా తీర్పు ప్రభావం ఆ చట్టంపై ఏమేరకుంటుందో చూడాల్సి ఉంది. ప్రమాదకరమైన వ్యక్తుల చేతుల్లోకి మారణాయుధాలు పోకుండా ప్రయత్నించే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలివ్వాలని సెనేట్ ఆమోదించిన బిల్లు ప్రతిపాదిస్తోంది. విద్యాసంస్థల భద్రతకూ, మానసిక వ్యాధులను అరికట్టడానికీ రాష్ట్రాలకు వందలకోట్ల డాలర్ల అదనపు నిధులివ్వడానికి వీలుకల్పిస్తోంది. అలాగే 21 ఏళ్లలోపువారికి మారణాయుధాల లభ్యత కఠినతరం చేస్తోంది. అలాంటివారి గత చరిత్రనూ, వారి మానసిక ఆరోగ్యాన్నీ మారణాయుధాల విక్రేత పోలీసుల సాయంతో తెలుసుకోవాల్సి ఉంటుంది. మూడురోజులపాటు జరిగే ఈ ప్రక్రియలో అనుమానాస్పద అంశాలు కనిపిస్తే రెండో దశ తనిఖీ ఉంటుంది. అది పదిరోజులపాటు సాగుతుంది. అసలు మారణాయుధాల కొనుగోలుకు ఇప్పుడున్న కనిష్ఠ వయసు అర్హతను 18 నుంచి 21కి మార్చాలన్న డెమొక్రాట్ల ప్రతిపాదనకు రిపబ్లికన్‌లు అంగీకరించలేదు. సాధారణ పౌరులకు తుపాకులు దక్కనీయకుండా ఏం చేయాలన్న ఆలోచనకు బదులు వాటి పేరుతో విద్యాసంస్థలకూ, ఆసుపత్రులకూ కోట్లాది డాలర్లు దక్కేలా చేయడం వల్ల ఒరిగేదేమిటో అంతుబట్టదు. పైకి ప్రజాస్వామ్య దేశంగా కనబడే అమెరికాలో తుపాకుల తయారీ యాజమాన్యాల నేతృత్వంలోని నేషనల్ రైఫిల్స్ అసోసియేషన్(ఎన్ఆర్ఏ) సమాజాన్ని శాసిస్తున్నది. తుపాకి కలిగి ఉండటం ఒక హోదాకు చిహ్నమనీ, అది లేకపోతే ఆత్మరక్షణ అసాధ్యమనీ పౌరులకు భ్రమలు కల్పించడంలో అది ఎన్నడో విజయం సాధించింది. రెండు ప్రధాన పార్టీల్లోనూ ఎన్ఆర్ఏ లాబీలు పనిచేస్తుంటాయి. కాకపోతే రిపబ్లికన్‌లతో పోలిస్తే డెమొక్రాట్లు కాస్త నయం. 2020లో తుపాకులకు 45,222 మంది మరణించారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో మూకుమ్మడి హత్యా కాండలు మొదలుకొని ఆత్మహత్యల వరకూ అన్నీ ఉన్నాయి. తుపాకి నీడన బతుకీడ్చే దుస్థితినుంచి సాధ్యమైనంత త్వరగా అమెరికా బయటపడాలని, బైడెన్ ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టం ఆ దిశగా ఒక మంచి ప్రారంభమవుతుందని ఆశించాలి.

# వివిధ దొంగతనాలకు పాల్పడిన నిందితులు అరెస్ట్ సొత్తు రికవరీ

పల్నాడు జిల్లా . నరసరావుపేట. జూన్ 28. (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ, నకరికల్లు, రొంపిచర్ల, ఐనవోలు ,కురిచేడు(ప్రకాశం జిల్లా) పోలీస్ స్టేషన్ల పరిధిలో లివివిధ దొంగతనాలకు పాల్పడిన నిందితుల అరెస్ట్ మరియు చోరి సొత్తు రికవరీ చేశారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ తెలిపారు.లిఈ సందర్భంగా ఎస్పీ రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ వినుకొండ, నకరికల్లు, రొంపిచర్ల, ఐనవోలు, కురిచేడు (ప్రకాశం జిల్లా) స్టేషన్ ల పరిధిలో గత సంవత్సర కాలంలో తాళం వేసి ఉన్న ఇళ్లలో ఇంటి తాళాలను, బీరువాలను పగలగొట్టి, చోరీలు



మరియు మోటార్ సైకిళ్ళ దొంగతనాల కేసులలో తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిలను టెక్నికల్ వింగ్ వారి సహాయంతో సి సి ఎస్ పోలీసులు మరియు వినుకొండ పట్టణ ఇన్స్పెక్టర్ బి. అశోక్ కుమార్ బృందం వారు దర్యాప్తు జరిపి, ది. 28-06-2022 వ తేదిన ఉదయం 9.00 గంటలకు సీఐ కి రాబడిన సమాచారం మేరకు దాడులు జరిపి వినుకొండ పట్టణంలోని గుడ్ షప్పర్డ్ స్కూల్ సమీపంలో నలుగురు ముద్దాయిలను, వినుకొండ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ డి. చెన్నకేశవులు , ఎస్ ఐ జి. రాజ్యలక్ష్మి మరియు తమ సిబ్బందితో కలిసి అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి చోరి సొత్తు బంగారం 338 గ్రాములు (42 సెవర్లు), వెండి 333 గ్రాములు, నగదు రూ. 1,68,000/- మరియు 4 మోటార్ సైకిల్స్ లను రికవరీ చేసినారు.

ముద్దాయి యొక్క వివరములు :

1.ముడావత్ చిన్న బ్రహ్మ నాయక్ ఏ బ్రహ్మ నాయక్, తండ్రి: సోమ్లా నాయక్, 51, గతంలో ఇతని పై పలు పోలీస్ స్టేషన్ లలో 36 దొంగతనాల కేసులు నమోదు అయి ఉన్నవి.

2.భూక్యా వెంకటేశ్వర్లు నాయక్, తండ్రి: గోప్లా నాయక్ , 35 సం//లు, కులం: సుగాలి, (ఇతను పాత నేరస్తుడు, గతంలో ఇతని పై పలు పోలీస్ స్టేషన్ లలో 28 దొంగతనాల కేసులు నమోదు అయి ఉన్నవి.)

3.భూక్యా తులసి నాయక్, తండ్రి: కోటా నాయక్, 28 సం// లు, కులం: సుగాలి,

4.మూడావత్ శివా నాయక్, తండ్రి:(లేటు) నాగేంద్ర నాయక్, 22 సం//లు, కులం: సుగాలి,

లిఈ దొంగతనాల కేసుల్లో ముద్దాయిలను చాకచక్యంగా అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసిన వినుకొండ సీఐ బృందాన్ని,సి సి ఎస్ సీఐ విజయ కృష్ణ బృందాన్ని, సాంకేతిక సహాయం అందించిన బృందాన్ని నగదు రివార్డులతో ఎస్పీ అభినందించినారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జి. బిందు మాధవ్ ఐపీఎస్ .,వినుకొండ సీఐ అశోక్ కుమార్ ,సి సి ఎస్ సీఐ విజయ కృష్ణ ,ఎస్సైలు చరణ్ , చెన్నకేశవులు ,రాజ్యలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ స్మశాన వాటికకు రెండు ఎకరాల భూమిని కేటాయించాలి


**ఎమ్మెల్యే పార్థసారథ కి వినతి పత్రం అందించిన గోగులమూడి రాజు**



పెనమలూరు, ప్రజాపాలన ప్రతినిధి : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కు మంగళవారం కుందేరు యస్ సి కాలనీ విచ్చేసిన పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి కి యస్ సి స్మశాన వాటికకు రెండు ఎకరాల భూమిని కేటాయించాలని పివి రావు మాల మహానాడు కృష్ణ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గోగులమూడి రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు రావెళ్ళ సంపత్ కుమార్ మరియు గ్రామస్తులు సంతకాలతో కూడిన మెమోరండం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా రాజు ఎమ్మెల్యే కి సమస్య గురించి వివరించారు కుందేరు దళిత వాడలలో ఒక మనిషి చనిపోతే చాలీ చాలని స్థలంలో శవాలను పెడుతున్న పరిస్థితి 50 సంవత్సరాల క్రితం 300 మంది జనాభాకు 20 సెంట్లు కేటాయిస్తే ఇప్పుడు సుమారు1300 మంది జనాభా కలిగి ఉన్న కాలనీకి కేవలం 20 సెంట్లు స్థలం చాలక అదికూడా పంటకాలవ పక్కన లోతట్టు ప్రాంతంలో కాలవ కోతకు గురిఅయి 15 సెంట్లులోపే మిగిలిందని కావున జగనన్న కాలనీలకు సేకరించే భూములతో పాటు యస్ సి ల స్మశానానికి రెండుఎకరాల భూమిని కేటాయించాలని రాజు కోరారు. ఎమ్మెల్యే పార్థసారథి ఈ సమస్యపై సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి కేటా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలకోట రాధిక. మాజీ సర్పంచ్ తాడంకి ఆదినారాయణ. జడ్పిటిసి సభ్యులు బాకీ బాబు. ఏఎంసి చైర్మన్ మద్దాల రామచంద్ర రావు. ఎంపీటీసీ సభ్యురాలు ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నందిపాటి బిందు మాధవి. స్థానిక వైఎస్ఆర్ నాయకులు కలకోట లక్ష్మి ప్రసాద్ రెడ్డి. తాతినేని కిషోర్ బాబు. గుజ్జుల కోటేశ్వరరావు. పిక బాలస్వామి. గోగులమూడి సాల్మన్ రాజు ప్రతాప్. ఉప్పులేటి జోజి. మువ్వల కపిల్. కొత్తూరు ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి వన్నె తెచ్చిన తెలుగు ప్రధాని స్వర్గీయ పీ.వీ నరసింహారావు

## స్వర్గీయ పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్



మచిలీపట్నం టౌన్, జూన్ 28, ప్రజాపాలన : మన దేశ తెలుగు ప్రధాని, బహుముఖ ప్రజ్ఞాశీలి, బహుభాషా కోవిదులు, అపర చాణిక్యులు గా ప్రశంసలందుకున్న ధీశాలి స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, పి.వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నం నగర కార్పోరేషన్ ప్రధాన రోడ్డు మెయిన్ పార్క్ ప్రక్కన గల స్వర్గీయ పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు, కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, బూరగడ్డ వేదవ్యాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పోరేషన్ మాజీ చైర్మన్, వేమూరి ఆనంద సూర్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, శిష్టా లోహిత్, తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, గోపు సత్యనారాయణ, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు, కోట ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ తదితరులు స్వర్గీయ పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ మహనీయుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొద్దిసేపు మౌనం పాటించి అనంతరంకేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి స్వర్గీయ పీ.వీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుని మాట్లాడారు..ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు,లిమాజీ పార్లమెంట్ సభ్యుడు, కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ.. బ్యాంకుల జాతీయకరణ ఆలోచన స్వర్గీయ పీవీ నరసింహారావు దే అన్నారు, దేశ ఔనత్యాన్ని కాపాడి, అనిశ్చితి నెలకొన్న సమయంలో ప్రధానమంత్రి పదవిని అలంకరించి తెలుగు ప్రధానిగా సుస్థిర పాలన ను అందించిన మహానుభావుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోతే జరిగే నష్టం అప్పట్లో స్వర్గీయ పీవీ నరసింహారావు కు తెలిసినందున ప్రధాని అయినా కూడా రాష్ట్ర విభజనకు ఇష్టపడలేదు అన్నారు.తెలుగుజాతి గౌరవాన్ని దశదిశలా వ్యాపింపజేసిన తొలి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడు ప్రధానమంత్రిగా పని చేయడం తెలుగు వారందరం ఎంతో అభినందించి గర్వపడాల్సిన విషయం అన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా విశిష్ట సేవలు అందించిన మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావుకు భారత ప్రభుత్వం వెంటనే భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు.దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకుండా కాపాడేందుకు స్వర్గీయ పీవీ నరసింహారావు చేసిన కృషి ప్రపంచ ప్రజల మన్ననలు అందుకుందని అన్నారు.నేటి యువతకు పీవీ నరసింహారావు ఆదర్శాలు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పోరేషన్ మాజీ చైర్మన్, వేమూరి ఆనంద సూర్య మాట్లాడుతూ.

తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు స్వర్గీయ పీవీ నరసింహారావు జీవిత విశేషాలు తెలియజేసేలా ఆ మహనీయుని జయంతి, వర్ధంతి లప్పుడు ప్రభుత్వ పరంగా కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తెలుగు వాడు ప్రధానమంత్రి అవుతున్నాడని అప్పట్లో తెలుగుదేశం పార్టీ స్వర్గీయ పీవీకి ఎంతో అండగా నిలిచింది అన్నారు.ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ దేశానికి చిరస్మరణీయ మైన సేవలను స్వర్గీయ పీవీ అందించారన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, శిష్టా లోహిత్ మాట్లాడుతూ.

స్వర్గీయ పీవీ నరసింహారావు బహుభాషా వేత్తగా, రాజనీతిజ్ఞుడుగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా దేశ ప్రజల హృదయాలలో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటారు అన్నారు.స్వర్గీయ పీవీ నరసింహారావు జీవిత ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందు ఉండాలి అన్నారు.తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ.స్వర్గీయ పీవీ నరసింహారావు ఏ రంగంలో ఉన్న సాహిత్య, సాంస్కృతిక విషయాలపై మక్కువ చూపేవారు అన్నారు.గ్రంథాలు బాగా చదివేవారు, రచనలు చేసేవారు ఇలా ఎన్నో రకాలైన విశేష సేవలను అందించిన స్వర్గీయ పీవీ ప్రజల హృదయాలలో ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తారు అన్నారు.మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ.మచిలీపట్నంలో స్వర్గీయ పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయించి పార్టీలకు అతీతంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి, వర్ధంతులను నిర్వహిస్తున్న పి.వి. ఫణికుమార్ కృషి అభినందనీయమన్నారు.స్వర్గీయ పీవీ ప్రధానిగా ఉన్నప్పుడు క్షీణ దశలో ఉన్న ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం వల్లే ఈనాటి కూడా మన దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంది అన్నారు.తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.స్వర్గీయ పీవీ నరసింహారావుకు స్థితప్రజ్ఞ బిరుదు ప్రదానం చేశారు అన్నారు.స్వర్గీయ పీవీ నరసింహారావు పేద వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారు అన్నారు. స్వర్గీయ పీవీ నాయకత్వంలో శాసనసభలో చారిత్రాత్మకమైన భూ సంస్కరణల చట్టం ఆమోదించి చరిత్ర సృష్టించారు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రాళ్ల కొట్టు రాము, వాలిశెట్టి తిరుమలరావు, బత్తిన దాసు,మరకాని పరబ్రహ్మం, కాసాని భాగ్య రావు, కట్టా అంజిబాబు, అజీమ్, గుమ్మడి విద్యాసాగర్, వేమూరి రామకృష్ణారావు, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, గుత్తికొండ సుబ్బారావు, వాడపల్లి బాలాజీ సువర్ణ కుమార్, లంకి శెట్టి నీరజ, కర్రెడ్ల సుశీల, బడుగు ఉమాదేవి, లతీఫ్ ఉనిసా, తదితరులతోపాటుగా రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర నాయకులు, గూడూరు శేఖర్, నేపాక పద్మావతి, పాలపర్తి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఎం ఈ ఓ కి వినతిపత్రం



నందిగామ జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం శివారు దేవినేని వెంకటరమణ కాలనీ నందు ప్రభుత్వ పాఠశాల నిర్వహించవలసిందిగా ఆ కాలనీవాసులు ఎప్పటి నుంచో కోరుతున్నారు.దీనిలో భాగంగా మం గళవారం మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారుఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ కమిటీ సభ్యులుశ్రీనివాస్ ,జంగా దమోదర్, నందిగా మ డివిఆర్ కాలని పేస్ మూడు సిపిఎం కమిటీ నా యకులు ఉప్పు తోళ్ళ స్వామి ,ఉప్పు పుల్లయ్య, నాగ రాజు, పాల్గొన్నారు.

# ఆటోల దొంగని అరెస్ట్ చేసిన చిల్లకల్లు పోలీసులు



చిల్లకల్లు జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి ఈ మ ధ్య కాలంలో వరుస దొంగతనాలతో ఈ ప్రాంతం అట్టు డికింది ఇటీవల ఆటోలు దొంగతనాలు బాగా జరుగుతున్నాయి. అలాంటిది ఒక సంఘటన అనుమం చి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే గ్రామంలో తన ఇంటి ముందు పెట్టిన ఎపి16 టిక్యూ 0912 నెంబర్ గల ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్టు బొల్లిగొర్ల రాము అను బాధితు డు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ద ర్యాప్తు ప్రారంభించిన చిల్లకల్లు ఎస్సై, దర్యాప్తులో భా గంగా ఎస్సైకి రాబడిన సమాచారం మేరకు గరికపా డు గ్రామ శివారులో అనుమానాస్పదంగా సంచరిస్తు న్న దండ్ల గణేష్ అను వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అనుమంచిపల్లి గ్రామంలో ఆటోను తనే దొంగతనం చేసినట్లు నేరం అంగీకరించి, దానితో పా టు అదే రోజు రాత్రి గుంటూరు జిల్లా తాడేపల్లి లో కూ డా మరొక ఆటోను దొంగతనం చేసినట్లు అంగీకరిం చగా,ఎస్సై ఆ రెండు ఆటోలను స్వాధీన పరచుకొని, సదరు ముద్దాయిని అరెస్ట్ చేయడమైనది. అతనిపై గతంలో గుంటూరు జిల్లా, కొత్తపేట పోలీస్ స్టేషన్లో కూడా ఆటో దొంగతనం కేసు ఉన్నట్లు వెల్లడైంది.

# బీజేపి ఆధ్వర్యంలో ఘనంగా పీ.వీ. నరసింహారావు జయంతి



మచిలీపట్నం టౌన్ : జూన్ 28, ప్రజాపాలన :మంగళవారం బీజేవైఎం రాష్ట్ర పదాధికారి బాపట్ల పార్లమెంట్ ఇన్చార్జ్ అయోధ్య రామయ్య రాము ఆధ్వర్యంలో భరతమాత ముద్దుబిడ్డ తొలి తెలుగు ప్రధాని, గొప్ప ఆర్థిక సంస్కరణ వేత్త, బహుభాషా కోవిదుడు పీ.వీ. నరసింహారావు జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించిన బిజెపి బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ గొప్ప రాజనీతిజ్ఞుడు, అసమాన ప్రజ్ఞావంతుడు, పీవీ నరసింహారావు అని వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, రాష్ట్ర సీనియర్ నాయకులు పంతం వెంకట గజేంద్ర రావు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు చలమలశెట్టి రామ కృష్ణ, ట్రేడర్స్ సెల్ కన్వీనర్ వై వి ఆర్ పాండురంగారావు ,డేటా సెల్ కన్వీనర్ వేములపల్లి వెంకటరమణ ,విన్నకోట సుబ్బారావు బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పుప్పాల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ ఆధ్వర్యంలో జూలై 11న మున్సిపల్ కార్మికుల సమ్మె



నరసరావుపేట.జూన్ 28.(ప్రజాపాలన ప్రతినిధి) :జేఏసీ ఆధ్వర్యంలో జూలై 11న మున్సిపల్ కార్మికుల సమ్మె నిర్వహిస్తున్నామని తక్షణమే కార్మికుల సమస్యను ప్రభుత్వం వెంటనే తీర్చాలని జేఏసీ నాయకులు వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక నరసరావుపేట్ట ఆధ్వర్యంలో జేఏసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని AITUC కార్యదర్శి వైదన వెంకట్ CITUCకార్యదర్శి సిలార్ CITUC అధ్యక్షులు ఉప్పలపాడు రంగయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా జూలై 11వ తేదీన మున్సిపల్ కార్మికులు సమ్మె చేయబోతున్నారు పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి కరోనా విపత్తులు పని చేస్తూ మరణించిన అటువంటి కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం 50 లక్షల రూపాయలు ప్రకటించాలి. రిటైర్డ్ అయిన కార్మికులకు మరియు మరణించినటువంటి కార్మికుల స్థానంలో వారి కుటుంబాలకు విధిగా పనులు కల్పించాలి. ఆప్కాస్ ను రద్దు చేయాలి ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలి. పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ల కి కనీస వేతనం మరియు హెల్త్ అలవెన్స్ వర్తింప చేయాలి. మున్సిపల్ కార్మికుల పై రాజకీయ వేధింపులు ఆపాలి. పండగ జాతీయ పూర్తి సెలవు దినాలను వర్తింపజేయాలి. పి ఎస్ ఈ ఎస్ ఐ లో నెలకొన్న సమస్యలను మున్సిపల్ కార్యాలయం పరిష్కారం చేయాలి. ఆప్కస్ కార్యాలయానికి కార్మికులను పంపుతున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి. మరణించిన కార్మికులకు వర్తింప చేసే మట్టి ఖర్చుల విధానం యధావిధిగా కొనసాగించాలి. మాస్టర్ కార్యాలయం ఎదుట కార్మికుల కు కనీసం వసతులు మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు నిర్మించాలి. మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ కాలనీలు నిర్మించాలి. ఈ కార్యక్రమంలో%రూ×ుఖజ% నాయకులు చిరుగురి చక్రం, శివ గుండమ్మ, దీనమ్మ, రామ్ %జ×ుఖజ% నాయకులు సాల్మన్ రాజు, ఆదాము, రాజు, మోషు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బహుజన మైనార్టీల పైన జరిగిన దాడులపై చర్చ



చిలకలూరిపేట: 28-జూన్( ప్రజా పాలన ప్రతినిధి): అంటరానితనం నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి చార్వాక గారు పల్నాడు జిల్లా హెడ్ కోటర్ నరసరావుపేట నందు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో దళిత నాయకులు కుల సంఘ నాయకులందరు పాల్గొని రానున్న జులై 9 వ తారీఖున అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి దళితులపై జరుగుతున్నటువంటి దాడులు మరియు రాష్ట్రంలో జరుగుతున్న మహిళలపై అత్యాచారాలు అన్యాయాలను మరియు కుల వివక్ష తో క్రిస్టియన్ మైనార్టీలపై జరుగుతున్నటువంటి దాడులను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై అక్రమాలపై చర్చించుకుని రానున్న ఎన్నికల్లో ఎలా ఈ తప్పుడు ప్రభుత్వాన్ని ఎదుర్కోవాలని ఉద్దేశంతో సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చార్వాకర్ మరియు విజయకుమార్ గారు కరీముల్లా గారు అడప మోహన్ గారు చంద్రం గారు నేలం యేసురాజు గారు అది బాబు గారు ఆనంద్ గారు కత్తి అరుణ్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు

# తొలి ఏకాదశి ఏర్పాట్లపై కలెక్టర్ 'శివశంకర్' సమీక్ష సమావేశం



నరసరావుపేట, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి ): పల్నాడు జిల్లా వినుకొండలో వెలసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీ శివ శంకర్ లో తేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నరసరావుపేట కలెక్టరేట్ కార్యాలయంలోని స్పందన హాలులో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో వచ్చేనెల 10వ తేదీన నిర్వహించనున్న తొలి ఏకాదశి తిరునాళ్ళ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల తర్వాత ఈ తిరునాళ్ళ జరుపుకోవడం జరుగుతున్నదని, అంతేకాకుండా ఘాట్ రోడ్డు ఏర్పాటు చేయడంవల్ల పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. మొదటిసారిగా అఖండ జ్యోతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం బారికేడ్లు, తోపులాటలు జరగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన మేర విద్యుదీకరణ చేయాలని దానికి సంబంధించి అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడవలసిన అవసరం ఉందని ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ని ఆదేశించారు. భోజన ప్యాకెట్ల అందించే విషయంలో స్థానిక ఎంపీడీవో ఇన్చార్జిగా ఉంటారని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పార్కింగ్ వసతి, ఏ ఏ వాహనాలను అనుమతించాలనే అంశంపై సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ ను తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన. సూచించారు. ఊరంతా శోభాయమానంగా ఉండేలా చూడాలన్నారు. వినుకొండ చరిత్రను విస్తృత ప్రాచుర్యం పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వినుకొండ ప్రాంతంలో ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థల సహాయ సహకారాలు తీసుకోవాలని ఆయన సూచించారు. సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ వినుకొండలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి మరింత ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా గతంలో అమరావతి, కోటప్పకొండ, మాచర్ల తదితర దేవస్థానాలలో గొప్పగా తిరునాళ్లను నిర్వహించామని అదేవిధంగా వినుకొండ తిరునాళ్లను కూడా ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు. తిరునాళ్ళ విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్, రెవిన్యూ, సంబంధిత శాఖలు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వినుకొండ శాసనసభ్యులు శ్రీ బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఘాట్రోడ్డు నిర్మాణం, తిరునాళ్ళ సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలపై విశదీకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విశేషంగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ చిన్న ఓబులేసు, రెవిన్యూ డివిజనల్ అధికారి శేషి రెడ్డి, వినుకొండ మండల రెవెన్యూ అధికారి అనిల్, దేవాదాయ శాఖ ఇన్చార్జి అసిస్టెంట్ కమిషనర్ మోహన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శోభారాణి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజా నాయక్, మున్సిపల్ శాఖ ,విద్యుత్ శాఖ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కారంపూడి ఫారెస్ట్ గార్డ్ సస్పెండ్

## సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీచేసిన జిల్లా అటవీ శాఖ అధికారులు




కారంపూడి... జూన్28....ప్రజాపాలన.. ప్రతినిధి :ఇటీవల నారా. లోకేష్ పర్యటనకు సంబంధించి తెలుగుదేశం పార్టీ వారు బ్యానర్లు ఏర్పాటు చేశారు. బ్యానర్లు కట్టుకోవటానికి అటవీ సంపదను వారికీ అప్పగించారన్నా అభియోగం పై ఉన్నత అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో వినుకొండ రేంజ్ డిఆర్వో ఆధ్వర్యంలో కారంపూడి ఫారెస్ట్ గార్డ్ పై విచారణ జరిపారు. ఫారెస్ట్ గార్డ్ కు వనసంరక్షణ సమితి అధ్యక్షులు కూడా సహకరించినట్లు సమాచారం. విచారణ జరిపిన ఫారెస్ట్ అధికారులు మంత్రాలమ్మ గుడి పరిసరాలలో ఉన్న అటవీ భూమిని పరిశీలించగా సుమారు 45 చెట్లను నరికి ఆ కర్రలను టీడీపీ జెండాలు కట్టుకోవటానికి గార్డ్ సహకరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నివేదికను జిల్లా అటవీ శాఖ అధికారులకు డిఆర్వో పంపటంతో కారంపూడి ఫారెస్ట్ గార్డ్ వెంకటరావు ను సోమవారం సాయంత్రం సస్పెండ్ చేసినట్లు అధికారుల ద్వారా తెలిసింది. ఈయనతో పాటు వనసంరక్షణ సమితి చైర్మన్ ను కుడా ఆ పదవి నుంచి తప్పించిన్నట్లు సమాచారం.

# ధర్మ పరిరక్షణ, ప్రజా సేవ లో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర దంపతుల సేవలు చిరస్మరణీయం



మచిలీపట్నం టౌన్ : జూన్ 28, ప్రజాపాలన :తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పోరేషన్ మాజీ చైర్మన్, వేమూరి ఆనంద సూర్య, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు బందరు కోట లోని రామాలయంలో టీడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రివర్యులు, కొల్లు రవీంద్ర దంపతులను మర్యాదపూర్వకంగా మంగళవారం కలుసుకుని ఎన్నో వ్యయ ప్రయాసలతో మంచి దేవాలయాన్ని నిర్మించి ఆధ్యాత్మిక, సేవ కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను కొల్లు రవీంద్ర దంపతులను, వేమూరి ఆనంద సూర్య తదితర రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు అభినందించి, ఘనంగా సత్కరించి రాష్ట్రంలో బ్రాహ్మణులు పడుతున్న పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి టీడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.రాష్ట్రంలో బ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. దేవాలయాల్లో పనిచేసే అర్చకులు, పురోహితులు, వేద పండితులు ఎన్నో రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదిగేందుకు గాను టీడిపి ప్రభుత్వం అప్పట్లో బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా అనేక రకాలైన సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తే, నేటి వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుపేద బ్రాహ్మణులకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పోరేషన్ మాజీ చైర్మన్, వేమూరి ఆనంద సూర్య మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నిరు పేద బ్రాహ్మణులకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా అందజేశామని, నేటి వైసీపీ ప్రభుత్వం లో బ్రాహ్మణ కార్పోరేషన్ ను నిర్వీర్యం చేయడం జరిగిందని రాష్ట్రంలోని బ్రాహ్మణులు అందరూ మోసపోయామని గ్రహించారు అన్నారు. ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితుల్లో బ్రాహ్మణులు అందరూ వైసీపీ ప్రభుత్వం పై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారన్నారు. బ్రాహ్మణుల లోని కడుపేదరికం చూసి చంద్రబాబు కార్పోరేషన్ ఏర్పాటు చేసి బ్రాహ్మణులకు అండగా ఉంటే, జగన్మోహన్ రెడ్డి బ్రాహ్మణ కార్పోరేషన్ కు 1000 కోట్లు ఇస్తానని బ్రాహ్మణులను నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి బ్రాహ్మణులకు నమ్మకద్రోహం చేశారు అని మండిపడ్డారు. బ్రాహ్మణుల ఉసురు ఈ వైసీపీ ప్రభుత్వానికి తప్పక తగులుతుంది అన్నారు. బ్రాహ్మణులందరూ చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, వి.రామకృష్ణారావు, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు, కోట ప్రసాద్, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, గూడూరు శేఖర్, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర మహిళా నాయకురాలు, నేపాక పద్మావతి, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, పి.వి. ఫణి కుమార్, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు, వాడపల్లి బాలాజీ సువర్ణ కుమార్, బివి కుటుంబరావు, పాలపర్తి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే వేడుకలకు పీఎంపీ డాక్టర్స్ హాజరుకావాలి



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి జూన్ 28: జూలై 1వ తేదీ శుక్రవారం ఉదయం కాకినాడ క్షత్రియ పరిషత్ ఫంక్షన్ హాల్లో ది పీఎంపీ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు అధ్యక్షతన నిర్వహిస్తున్న లిడాక్టర్స్ డేలి వేడుకలలో వైద్య వృత్తి లో విశేష సేవలందిస్తున్న ప్రముఖ వైద్య నిపుణులను,అలాగే వారి బిడ్డలను వైద్యులుగా తీర్చిదిద్దిన పీఎంపీ సభ్యులను పీఎంపీ రాష్ట్ర నాయకుల చేతులమీదుగా గౌరవంగా సత్కరించటం జరుగుతుందని. ఈ సమావేశం కు జిల్లా లోని పీఎంపీ సభ్యులందరూ తప్పక హాజరుకావలసిందిగా కోరుచున్నాము. జిల్లా ఉపాధ్యక్షులు, గోకవరం,ఏజన్సీ మండలాల అధ్యక్షులు.పి చిన్ని తెలిపారు.

# విజయవాడ సర్కిల్-2 పరిధిలో కమిషనర్ క్షేత్ర స్థాయి పర్యటన



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : నగరంలో పారిశుధ్య నిర్వహణ పరిశీలనలో భాగంగా కమిషనర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐ.ఏ.ఎస్ మంగళవారం సర్కిల్–2 పరిధిలోని మారుతీ నగర్, మధురానగర్, సాంబమూర్తి రోడ్, అలంకార్ సెంటర్ మొదలగు ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. 29వ సచివాలయం పరిధిలోని మారుతీ నగర్ నందు పారిశుధ్య నిర్వహణకు సంబందించి ఇంటింటి చెత్త సేకరణ సక్రమముగా జరగకపోవుట గమనించి పారిశుధ్య నిర్వహణ విధానము మెరుగుపరచి పూర్తి స్థాయిలో నూరు శాతం నివాసాల నుండి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు.ఆయా ప్రాంతాలలో సైడ్ డ్రెయిన్స్ నందు వర్షపు నీటి పారుదల విధానము పరిశీలించి వర్షపు నీటి ప్రవాహమునకు డ్రెయిన్ నందు అడ్డంగా ఉన్న చెత్త మరియు వ్యర్ధములు తొలగించి మురుగునీరు మరియు వర్షపు నీటి ప్రవాహం సక్రమము పారేవిధంగా చూడాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఫుట్ పాత్ క్రింద డ్రెయిన్లు ఎప్పుడు శుభ్రం చేసినది తదుపరి మరలా ఎప్పుడు శుభ్ర పరచవలసియున్నది .మొదలగు అంశాలతో కూడిన నివేదిక సాయంత్రానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మదురానగర్ సాయిబాబా కాలనీ రైల్వే ట్రాక్ లైన్ లో కొంత వరకు మాత్రమే కాంపౌండ్ వాల్ ఉండుట గమనించి మిగిలిన ప్రాంతములో ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి సాంబమూర్తి రోడ్ లో పర్యటిస్తూ రోడ్ ఎండ్ టు ఎండ్ ఇంటర్ లాకింగ్ టైల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, 36వ డివిజన్ పరిధిలోని చర్చి ఎదురుగా కెనాల్ బండ్ లో గోడలేని చోట్ల గోడ నిర్మాణం చేపట్టి ఫెన్సింగ్ వేయాలని మరియు శ్రీలక్ష్మి ఇంజనీరింగ్ వర్క్స్ ఎదురుగా గల సెంట్రల్ డివైడర్ నందలి సెంట్రల్ లైటింగ్ పోల్ కు కెనాల్ బండ్ వీక్షించే విధంగా సి.సి.కెమెరా ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా లెనిన్ సెంటర్ నుండి అలంకార్ వైపు గల వంతెన పై ఫెన్సింగ్ ఏర్పాటు చేయునట్లుగా చూడాలని సూచించారు. పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డా.శ్రీదేవి మరియు ఇతర క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# రోజు రోజుకి ప్రాణాపాయంగా మారుతున్న మంగినపూడి బీచ్



మచిలీపట్నం టౌన్ : జూన్ 28, ప్రజాపాలన: పాఠశాలలకు, కాలేజీలకు సెలవు కావడంతో ఉల్లాసంగా ఉత్సాహంగా విహారయాత్రకు బయల్దేరిన ప్రజలు ఎక్కువగా సముద్ర స్నానానికి వెళుతూ ఉంటారు మచిలీపట్నం సోమవారం నాడు మంగినిపూడి బీచ్ కి సముద్ర స్నానానికి వచ్చిన యాత్రికుడు యాదవ్ జోగరం విజయవాడకు చెందిన వ్యక్తి లోతుకు వెళ్లడంతో అలల తాకిడికి మునిగిపోయాడు అక్కడే ఉన్న జోగారం భార్య కేకలు వేయడంతో ఎస్ఐ జగదీష్ చంద్ర బోస్ పర్యవేక్షణలో మెరైన్ కానిస్టేబులు నాంచార్య, శివ జాకెట్ లైట్ బోయ తో వెళ్లి రక్షించారు. జోగారం కుటుంబ సభ్యులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు అక్కడ ఉన్న ప్రజలు మెరైన్ పోలీసులను అభినందించారు.కాగా మంగిన పూడి బీచ్ స్నానానికి అనువైన ప్రాంతం కాదు అని నిపుణులు అంటున్నారు. సైక్లోన్ ప్రభావం అనంతరం సముద్రం ఆటు పోట్లు లో వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల సముద్రంలో ఎక్కువ మేటలు( ఎత్తు ,పల్లాలు,గుంతలు ) పడుతున్నాయి దీనివలన సముద్ర స్నానానికి వచ్చే యాత్రికులకు ఎక్కడ ఎక్కువ లోతు ఉంటుందో ఎక్కడ తక్కువ లోతు ఉంటుందో యాత్రికులకు తెలియక పోవడంతో ప్రమాదాలకు గురవుతు న్నారు తుఫాన్ ల ప్రభావం అనం తరం , సముద్రంలో వీచే గాలులు వల్ల మేటలు వేసి గుంతలు పడుతుంది దీనికి కారణం సముద్ర నైసర్గిక స్వరూపం అదేవిధంగా సముద్ర స్నానాలు చేసే చోట మత్స్యకారులు బోటులకు అటు వైపు నుండి వేట్టకు వెళ్లడం తో సముద్రంలో ఉన్న గుంటలు మరింత ఎక్కువగా పడుతున్నాయి వేరే ప్రాంతం నుండి వచ్చిన స్థానికేతర లో ఈ విషయాన్ని గ్రహించకపోవడం తో ప్రమాదం బారిన పడుతున్నారు ఈ వేసవికాలంలో రెండు నెలల్లోనే 17 మంది ప్రమాద బారిన పడితే 14 మందిని పోలీసులు రక్షించగలగా ముగ్గురుమృతి చెందారు మంగినపూడి బీచ్ స్నానానికి అనువైన ప్రాంతం కాదని 8 సంవత్సరాల క్రితం మూసివేశారని స్థానికులు చెపుతున్నారు రెవెన్యూ సిబ్బంది స్థానికేతర పర్యాటకులను దృష్టి లో ఉంచుకొని ప్రమాద హెచ్చరిక బోర్డులను,ఎర్ర జెండాల ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రమాద ప్రదేశాలను గుర్తించి రోపులను ఏర్పాటుచేయాలని ,మహిళ పర్యాటకులకు కనీస అవసరాలు మంచినీటి వసతిని, మరుగుదొడ్లను , దుస్తులు మార్చుకునే గదులను ఏర్పాటు చేయాలని అంటున్నారు సెలవు దినాలలో పండుగ సమయాలలో ఎక్కువమంది పర్యాటకులు వస్తున్నారు అదే సమయం లో మచిలీపట్నం రూరల్ పోలీసులు అలంకారప్రాయంగా మారిన పోలీసు ఔట్ పోస్ట్ పోలీసు స్టేషన్ లో సిబ్బందిని కేటాయించి సముద్ర ప్రాంతంలో ఎక్కువ భద్రతను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించావసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు నైరుతి ఋతుపవన వీచడం వల్లన సముద్రంలో ఉన్న మేటలు (ఎత్తు పల్లాలు,గుంతలు) పుడూకుంటాయి అప్పటివరకు స్నానానికి వెళ్ళే యాత్రికులు సహకరించి లోతుకు వెళ్లవద్దని ,మద్యం సేవించి వచ్చేవారు సముద్ర స్నానానికి వెళ్లవద్దని పోలీసులు హెచ్చరించారు.

# కొత్త ఈక్విటీ క్యాంపెయిన్ ప్రారంభించిన హిమాలయా




గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 28: గుంటూరు: అగ్రగామి వెల్నెస్ బ్రాండ్లలో ఒకటైన హిమాలయా వెల్నెస్ కంపెనీ, అన్ని వయసులలోని వినియోగదారులకు ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల ప్రాధాన్యతనిచ్చేలా స్ఫూర్తిని కలిగించే ఒక కొత్త ఈక్విటీ క్యాంపెయిన్ ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్ హిమాలయా యొక్క ముఖ్య ఉద్దేశ్యం అయిన "ప్రతి ఇంట్లోనూ శ్రేయస్సు, ప్రతి హృదయంలోనూ సంతోషం"కు జీవం తెస్తుంది. హిమాలయా వెల్నెస్ కంపెనీ వినియోగదారు ఉత్పత్తుల విభాగం బిజినెస్ డైరెక్టర్ రాజేష్ క్రిష్ణమూర్తి క్యాంపెయిన్ గురించి మాట్లాడుతూ, "ఈ బ్రాండు చిత్రం, ఆరోగ్యంగా, సంతోషంగా జీవించడం కోసం వెల్నెస్ (శ్రేయస్సు) యొక్క పాత్రపై అవగాహన కల్పించాలనే మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది. ప్రతి ఇంట్లోనూ శ్రేయస్సు, ప్రతి హృదయంలోనూ సంతోషం అనే మా ముఖ్య ఉద్దేశ్యాన్ని బలపరచేలా తల నుండి పాదాల వరకు అత్యుత్తమ శ్రేణి వినియోగదారు ఉత్పత్తులకు హిమాలయా మార్గదర్శకత్వం వహించింది మరియు అభివృద్ధి చేసింది" అన్నారు.

# నిరుపేదలకు వరం అమ్మఒడి: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను




జగ్గయ్యపేట జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో మంగళవారం నాడు ఒక ప్రకటన లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ సామినేని ఉదయభాను మాట్లాడుతూ నిరుపేదలకు వరం అమ్మఒడి అని,నిన్న శ్రీకాకుళంలో నిర్వహించిన కార్యక్రమంలో 82,31,502 మంది విద్యార్థులకు అమ్మ ఒడితో లబ్ధి చేకూరుస్తూ 43,96, 4 02 మంది తల్లుల ఖాతాల్లో రూ.6,595 కోట్లను ము ఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి గారు సోమవారం తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, అలాగే మూడో ఏడాది అమ్మఒడి పథకం ద్వారా నియోజక వర్గ వ్యాప్తంగా 22 వేల 484 మంది విద్యార్థుల త ల్లుల ఖాతాలో 33 కోట్ల 72 లక్షల 60 వేల రూపాయ లుజమ చేయడం జరిగిందని,మనిషి తలరాతను మార్చగలిగే శక్తి చదువుకు మాత్రమే ఉందని, చదువు పై పెట్టే ప్రతి రూపాయి కూడా పిల్లల తలరాతలు మా రుస్తుందని,సుదీర్ఘ పాదయాత్రలో ప్రతి తల్లి కష్టాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చూసారు కా బ్బటే అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీని నిలబె ట్టుకున్నారు అని,అమ్మ ఒడితో రాష్ట్రంలో ఎక్కువగా పేద విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు అని,చిన్న చి న్న పనులు చేసుకునే తల్లిదండ్రులపై ఆర్థిక భారం ప డకుండా వాళ్లకు జగనన్న ప్రభుత్వం భరోసా ఇస్తోంది అని,గత ప్రభుత్వ పాలకులు విద్యకు ప్రాధాన్యత ఇ వ్వలేదని,నేడు జగన్ మోహన్ రెడ్డి ప్రతి విద్యార్థి భ వితకు భరోసా కల్పిస్తున్నారని తెలియజేసారు.

# యార్లగడ్డ కోలుకోవాలని ప్రత్యేక పూజలు



హనుమాన్జంక్షన్, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 28::కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ యార్లగడ్డ వెంకట్రావు కరోనా నుండి త్వరగా కోలుకోవాలని కోరుతూ ఆయన అభిమానులు హనుమాన్ జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. యార్లగడ్డ గత మూడు రోజులుగా కరోనా తో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న యార్లగడ్డ అభిమానులు మంగళవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకట్రావు త్వరగా కోలుకుని నియోజకవర్గంలోకి రావాలని,ఈ సారి ప్రజా క్షేత్రంలో గెలవాలని హనుమంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకులపాడు మాజీ సర్పంచ్ కాలి రమేష్, పొట్లూరి బెనర్జీ, దుర్గ,పడకల రాజగోపాల్ ,తలుపుల పుల్లయ్య,కలపాలవంశీ, కొల్లి. చందు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు పాలన ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

**59వ డివిజన్ 235 వ వార్డు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం జోరువానలోనూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా పర్యటన**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర ప్రజలకు మెరుగైన సౌకర్యాలతో పాటు ప్రజల చెంతకు పాలన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సోమవారం 59 వ డివిజన్ - 235 వ వార్డు సచివాలయం పరిధిలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానా, పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రధాన సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం, వీఎంసీ సహకారంతో మౌలిక సదుపాయాలు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అలాగే నూతన బ్లాక్ లలో కొత్త వాలంటీర్లను త్వరలోనే నియమించి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలియజేశారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని అవసరమైతే ఈ ప్రాంతంలో కొత్త సచివాలయ ఏర్పాటు దిశగా కూడా ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో వాలంటీర్ల పనితీరు అమోఘమని ఎమ్మెల్యే మ్లలాది విష్ణు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నవరత్నాలలో వాలంటీర్ల వ్యవస్థను కలుపుకుని దశ రత్నాలుగా ఆయన అభివర్ణించారు. నవరత్నాల పథకాలను ప్రజలు ఏవిధంగా స్వాగిస్తున్నారో.. అదే విధంగా వాలంటీర్లను కూడా ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలపై వారాంతానికి యాక్షన్ టేకెన్ రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాజు, డీఈ రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, నాయకులు హాఫీజుల్లా, భోగాది మురళి, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, నందెపు సురేష్, నేరెళ్ల శివ, షేక్ అమిత్, గల్లెపోగు రాజు, కొండలరావు, తమ్మిశెట్టి రాజు, చింతా శ్రీను, షేక్ జమీర్ భాష, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు



కావలి జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి :కావలి పరిధిలోని జాతీయ రహదారిలో చెన్నాయపాలెం క్రాస్ లో రోడ్డు దాటుతున్న వాయిల బుజ్జమ్మ అనే మహిళను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గురించి 108 వాహనంలో కావలి ఏరియా వైద్యశాలకు తరలించగా వైద్యులు చికిత్సను అందించారు. మెరుగైన వైద్యం కోసం ఆమెను నెల్లూరుకు తరలించారు. పెద్ద పట్టపాలేనికి చెందిన బుజ్జమ్మ గా గుర్తించారు. ఈమె నిత్యం గ్రామం నుంచి చేపలు తెచ్చి కావలి చుట్టుపక్కల గ్రామాల్లో అమ్ముతుంది. రోజువారీగా రోడ్డు దాతుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

## మద్దతు ధరకు పంట కొనుగోలు

**బాపట్ల జిల్లా మార్క్ ఫెడ్ డీఎం కరుణ**



కోమలి (పిట్టలవానిపాలెం - ప్రజాపాలన) : రైతులు పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని బాపట్ల జిల్లా మార్క్ ఫెడ్ డీఎం కరుణ తెలిపారు. పిట్టలవానిపాలెం మండల పరిధిలోని కోమలి రైతు భరోసా కేంద్రంలోనా షెడ్, ఏపీ మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో జీడీసీఎంఎస్ వారి ద్వారా నిర్వహించబడుతున్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పెసర పంటను వారి దగ్గర నుంచి రూ. 7275 మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని చెప్పారు. దీనికి సంబంధించిన నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరించారు. గ్రామంలోని రైతులందరూ ముందుగా తమ పేర్లను రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ టి.ప్రసాద్, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ మర్రెడ్డి, శివన్నారాయణ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం యువతి కావలిలో ఆత్మహత్యాయత్నం



కావలి జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి :శ్రీకాకుళంకు చెందిన ఓ యువతి కావలిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. కావలి పట్టణం అడవిరాజుపాలేనికి చెందిన ఓ ప్రైవేట్ బస్సు డ్రైవర్ తో పరిచయం ఏర్పడి ప్రేమించుకున్నారు. కానీ ఆ డ్రైవర్ వారి బంధువుల అమ్మాయిని పెళ్ళి చేసుకుంటున్నట్లు తెలుసుకుంది. కావలికి వచ్చినా యువతి నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు గుర్తించి 108 వాహనంలో ఏరియా వైద్యశాలకు తరలించగా చికిత్సను అందిస్తున్నారు.

## కావలి ఓవర్ బ్రిడ్జి పై మరమ్మతులకు చర్యలు: ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి



కావలి జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి :కావలి పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే పై ఓవర్ వంతెన పై ఏర్పడిన గతుకులను మరమ్మతులు చేయిస్తామని కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం వంతెనను ఆయన పరిశీలించారు. ఇప్పటికే హైవే, ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభించి తాత్కాలికంగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. త్వరలో ఇటుగా హైవే నిర్మాణం కూడా జరుగుతుందని, ఆ ఏర్పాట్లు జర్గుతున్నట్లు చెప్పారు.

## ప్లీనరీ సమావేశానికి తప్పక హాజరు కావాలి



పిట్టలవానిపాలెం - ప్రజాపాలన : బాపట్ల మార్కెట్ యార్డ్ లో ఈ నెల 30, జులై 1వ తేదీన జరిగే వైసీపీ ప్లీనరీ సమావేశానికి పిట్టలవానిపాలెం మండల పరిధిలో ఉన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరుకావాలని వైసీపీ మండల కన్వీనర్, మండల ఎంపిపి షేక్ బాజీ మంగళవారం చందోలు వైస్సార్సీపీ పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహమ్మద్ హుస్సేన్, మండల వైస్ ఎంపీపీ, మండల వైయస్ఆర్ సీపీ నాయకులు గోవా తోటి విజయ్, మునీర్, వీరయ్య, తదితరులు పాల్గున్నారు.

## గురుకులాల్లో బదిలీలు నిలుపుదల చేయాలి

**రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవి బాబు**



చిలకలూరిపేటబీ28-జూన్(ప్రజ్ఞా పాలన ప్రతినధి):రాష్ట్రం లోనే ఉన్న ఆయా గురుకుల పాఠశాలలు పనిచేస్తున్న ఉపాధ్యాయులు, లెక్చరర్స్ (ప్రొఫెసర్స్) బదిలీల నిలుపుదల చేయాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవి బాబును విజయవాడలోని తన కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1600ల వందల పైచిలుకుగా ఉపాధ్యాయులు, లెక్చరర్స్ (ప్రొఫెసర్స్) పనిచేస్తున్నారని అకస్మాత్తుగా ప్రభుత్వలోని కొంత మంది ఉద్యోగులు బదిలీల ప్రక్రియ ప్రారంభించారని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు చాలీచాలని జీతాలు ఇస్తున్నారని, బదిలీలు చేపడితే పలు ఇబ్బంది ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్, చైర్మన్ విన్నవించడం జరిగింది. దీనిపై ఆయన స్పందిస్తూ చిన్నపాటి ఉద్యోగులపైన కక్ష సాధింపు చర్యలు మానివేసి, బదిలీల ప్రక్రియను నిలుపుదల చేయాలని సంబంధిత శాఖ ఉద్యోగులకు ఆయన చెప్పడం జరిగింది. గిరిజన సంఘాల తరఫునుంచి ఆయనకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులం అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుల, లెక్చరర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కె. లక్ష్మీ నాయక్, ఏ.పిగిరిజన సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్, కోస్తాంధ్ర నందా యువసేన రాష్ట్ర అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, దళిత నాయకులు సలికినీడి నాగరాజు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన పెద్దరెడ్డిపాలెం గ్రామ మాజీ సర్పంచ్




నరసరావుపేట. జూన్. 28. (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారి సమక్షంలో నరసరావుపేట మండలం పెద్దరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మే శ్రీనివాస రావు తో పాటు మరో 10 టీడీపీ కుటుంబాలు వైసీపీలో చేరాయి. గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ గతంలో టీడీపీ పాలనలో పసుపు కండువా కప్పుకుంటేనే పథకాలు ఇస్తమనేవారని..నేడు పార్టీలతో సంబంధం లేకుండా కులం, మతం, ప్రాంతం, రాజకీయం చూడకుండా అర్హులైన అందరికి పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్ దని అన్నారు. ఇలాంటి పాలన చూసి.. మెచ్చి.. వైఎస్సార్సీపీలో చేరిన ఈ కుటుంబాలన్నింటికి అండగా ఉండటంతో పాటు.. రానున్న రోజుల్లో రాజకీయంగా వీరందరికి సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామంలో ఎస్టీ లకు కమ్యూనిటీ హాల్ కూడా నిర్మిస్తాం. కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు , పెద్దరెడ్డిపాలెం గ్రామ నాయకులు శ్రీకాంత్ రెడ్డి , శివారెడ్డి , సుధాకర్ రెడ్డి , కృష్ణారెడ్డి , పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరిస్తాం:ప్రభుత్వ సలహాదారు సజ్జల హామీ



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 28:: మీసేవా కేంద్రాల నిర్వాహకులు సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మీసేవ నిర్వాహకుల రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు ఐ.వి.నారాయణ ఆధ్వర్యంలో మీసేవ నిర్వాహకులు సజ్జలను కలిసి తమ అపరిష్కృత సమస్యలపై వినతిపత్రం అందించారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవలు అందిస్తూ జీవనం సాగిస్తున్న మీ సేవల నిర్వాహకుల సమస్యలను వివరించగా సజ్జల స్పందించి న్యాయమైన సమస్య లు తీరుస్తామని హామీ ఇచ్చి వెంటనే పరిశీలించమని ఈ.ఎస్.సి.డి అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయంలో అందిస్తున్న సేవలు అన్నిటినీ బయట సమానంగా మీ సేవ కేంద్రాల్లోనూ కొనసాగించాలని, అలాగే మీ సేవ కేంద్రాల్లో తొలగించిన కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు మ్యుటేషన్, అడంగల్ కరెక్షన్, రేషన్ కార్డులు సర్వీసులు, ఓటర్ కార్డులు, ఈ కేవైసీ తదితర సేవలు అన్నిటిని వెంటనే పునరుద్ధరించాలని సజ్జలను కోరగా సానుకూలంగా స్పందించినట్లు సంఘం అధ్యక్షుడు ఐ వి.నారాయణ తెలిపారు. ఇన్నాళ్లకు స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఈ సేవా సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. సజ్జలను కలిసిన వారిలో మీ సేవా సంఘం నాయకులు రాజ వర్ధన్, పిల్లా వీరన్న, పి.సత్య, ఎం.చైతన్య తదితరులు ఉన్నారు.

## భవితకు భరోసా అమ్మఒడి: అంబటి రాంబాబు



సత్తెనపల్లి:ప్రజాపాలన ప్రతినిధి: పేదింటి విద్యార్థుల భవితకు భరోసా కల్పించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి అమ్మ ఒడి పథకాన్ని కొనసాగిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో జరిగిన అమ్మఒడి మూడో విడత ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మంత్రివర్యులు అంబటి మాట్లాడుతూ పేద కుటుంబంలో విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో బడిమధ్యలో మానేయకుండా ఉండేందుకు, చదువుకుంటున్న పిల్లల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అమ్మ ఒడి పథకం వరంలా మారిందన్నారు. పాదయాత్రలో పేదల కష్టాలు చూసి, చలించి, ఆలోచించి జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాన్ని నవరత్నాల్లో చేర్చారన్నారు. రాష్ట్రంలో విద్య,వైద్యం, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి చరిత్రాత్మకమైన సంస్కరణలు ప్రవేశపెట్టారని తెలిపారు. నాడు -నేడు, జగనన్న గోరుముద్ద,దీవె న,వసతి లాంటి విద్య సంస్కరణలతో మెరుగైన విద్య లభిస్తుందన్నారు. ఈ పథకం నిర్వహిస్తున్న 15 వేల రూపాయల లో ఒక వెయ్యి పాఠశాల నిర్వహణకు,మరో వెయ్యి రూపాయలు టాయిలెట్లు నిర్వహణ వినియోగించడం జరుగుతుందన్నారు. ప్రజలు దీన్ని అర్థం చేసుకొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల రాజనారాయణ తదితరులు ప్రసంగించారు. అనంతరం అమ్మ ఒడి పథకం నమూనా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివ రావు,ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తం రావు, ఉమ్మడి జిల్లా రైతు సలహా మండలి సభ్యులు కళా విజయ భాస్కర్ రెడ్డి ,ఎంపిపి షేక్ జైబూన్ బి, జడ్పిటిసి సభ్యులు సంకటి నాగేశ్వరమ్మ,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్,కట్ట సాంబయ్య, ఎంపిడిఓ సత్యనారాయణ, కమిషనర్ కొలిమి షమ్మి, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, చిలక జైపాల్, ఈసా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఆర్సీ ప్రొటెక్షన్ మరియు ప్రగతి నారీ శక్తి ఆధ్వర్యంలో మహిళాభివృద్ధికి కృషి



చిలకలూరిపేట: 28-జూన్( ప్రజా పలన ప్రతినిధి) హెచ్ఆర్సీ ప్రొటెక్షన్ మరియు ప్రగతి నారీ శక్తి ఆధ్వర్యంలో వేవ్స్ సంస్థ సహాయంతో వెంగలయపాలెం గుంటూరులో ఆడవారికి పని కోసం, జీవన భృతి కోసం కుట్టుమిషన్లను ఏర్పాటు చేయడమే కాకుండా కొన్ని బయట సంస్థల నుంచి కూడా అందించి మహిళా ఉన్నతికి పాటుపడుతున్నారు. ఇంకా అనేకమంది ఆడవారు అనేక ప్రాంతాల్లో పని కోసం ఎదురు చూస్తున్నారు. మీ వద్ద ఎటువంటి పని, జాబ్ వర్క్ ఉన్న మా సంస్థలని మీరు తెలియజేయగలరు. మీ వద్ద ఉన్నటువంటి టాలెంట్ ని మేము బయటికి తీసి తద్వారా మీకు డబ్బు సమకూర్చే విధంగా మేము మార్కెటింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

## మృతి చెందిన ఆర్మీ జవాన్ భార్యకు రూ.30 లక్షలు చెక్కు అందజేత



చందోలు (పిట్టలవానిపాలెం - ప్రజాపాలన) : ఇటీవల మండల పరిధిలోని చందోలు ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో చందోలు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ జాకీర్ హుస్సేన్ మృతి చెందిన సంఘటన విదేతమే. ఈ నేపథ్యంలో అతనికి ఎస్.బీ.ఐ లో రూ. 30 లక్షలు వరకు ఇన్సూరెన్స్ క్లైమ్ అయి ఉన్నందున సోమవారం ఎస్.బీ.ఐ తెనాలి అర్ఎం ఎన్.ఎల్.కె.ఎమ్.వి ప్రసాద్, చందోలు బ్రాంచ్ మేనేజర్ ఇంద్ర వేము చందోలు బ్యాంకుకు సందర్శించి మృతుడు జాకీర్ హుస్సేన్ నామిని అయిన భార్యకు రూ. 30 లక్షలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌరీ దేవి విజయకుమారి మునీర్,ఖాజా కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో చర్చ లేకుండానే అంశాలు ఆమోదం...



చిలకలూరిపేట: 28-జూన్(ప్రజాపాలన ప్రతినిధి) మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం 11 గంటలకు స్థానిక కౌన్సిల్ హాలులో జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు చైర్మన్ రఫాని ప్రకటించారు. టిడిపి ఫ్లోర్ లీటర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌన్సిల్ హాల్లో ఉంచిన సంచులు ఎవరివో పంపాలని దాని వలన దుర్వాసన వెలువడుతుందని అన్నారు. ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ సెక్షన్లో అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. 32 వ వార్డు కౌన్సిలర్ రాజేంద్ర మాట్లాడుతూ తమకు వార్డులో విలువ లేదని సచివాలయంలో ప్రోటోకాల్ పాటించలేదని అన్నారు. ఈ విషయాన్ని తర్వాత మాట్లాడదామని చైర్మన్ తెలపగా కోపంతో ఆయన కౌన్సిల్ హాల్ నుండి వెళ్ళిపోయారు. మొత్తం మీద అజెండాలోని 20 అంశాలు ఆమోదిస్తున్నట్లు ఎటువంటి చర్చ జరగకుండానే కౌన్సిల్ సమావేశం ముగిసింది.

## తహసిల్దార్ల బదిలీలకు సంబంధించి 3 జిల్లాల కలెక్టర్ల కమిటీ భేటీ



మచిలీపట్నం కలెక్టరేట్ : జూన్ 28, ప్రజాపాలన :కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లాల కలెక్టర్ల కమిటీ మంగళవారం మచిలీపట్నం కలెక్టరేట్ సమావేశమైయింది. ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో తహసిల్దార్లు క్రింది స్థాయి రెవెన్యూ ఉద్యోగులు, ఇతర కార్యాలయాల సిబ్బంది బదిలీలకు సంబంధించి, ఉద్యోగుల నుండి అందిన బదిలీ ధరఖాస్తులు,అందుబాటులో ఉన్న ఖాళీలు కమిటీ పరిశీలించింది. పరిపాలన పరంగా చేయవలసిన బదిలీలపై కమిటీ చర్చించి తుది నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ యస్. ఢిల్లీరావు, ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల, 3 జిల్లాల డిఆర్వోలు ఎం. వెంకటేశ్వర్లు కృష్ణా, కె. మోహన్ కుమార్(ఎన్టీఆర్ జిల్లా), ఎవిఎన్ఎస్ మూర్తి (ఏలూరు జిల్లా) పాల్గొన్నారు.

## గిరిజన మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ముగ్గురిపై కేసునమోదు




కావలి జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి :కావలి మండలం ఆర్.సి.పాలేనికి చెందిన గిరిజన మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి, ఆమెను ఆమె భర్తపై దాడిచేసిన ముగ్గురు వ్యక్తులపై కావలి రూరల్ పోలీసులు కేసునమోదు చేశారు. భర్త, పిల్లలతో తుమ్మలపెంట బీచ్ కు రాగా అదే గ్రామానికి చెందిన పొంకం పవన్, పొంకం వేణు, పొంకం కిరణ్ అనేవారు మద్యం మత్తులో ఆ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఊరికి వచ్చి జరిగిన సంఘటనను తెలపగా అక్కడ కూడా వారు మా పైనే చెబుతారా అంటూ దాడికి దిగారు. దీంతో గిరిజన సంక్షేమ సంఘం వారు వీరికి అండగా నిలిచారు. కావలి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మొహెంజొదారో చేదు జ్ఞాపకాల్ని మర్చిపోలేదింకా!



బుట్ట బొమ్మగా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే తన కెరీర్ లో ఉత్థాన పతనాల గురించి తాజా ఇంటర్వ్యూలో వెల్లడించింది. కెరీర్ లో మొత్తం ఆరు వరుస అత్యుత్తమ విజయాలను అందుకున్నానని తెలిపిన పూజా హృతిక్ తో తన బాలీవుడ్ డెబ్యూ సినిమా మొహంజోదారో జ్ఞాపకాలను కూడా పంచుకుంది. ఈ సినిమా తన కెరీర్ లో చెత్త అని ప్రస్థావించింది. మొహంజోదారో ని లీస్ట్ మూవీగా అభివర్ణించింది.హృతిక్ రోషన్ తో కలిసి చేసిన ఈ సినిమా తన కెరీర్ లో అత్యల్ప స్థానంలో ఉందని .. ఆ మూవీ వల్ల తనకు ఆ ఏడాది అవకాశాలు ఏవీ రాలేదని కూడా వెల్లడించింది. పూజా హెగ్డే చివరికి తెలుగులో తనను ఆదుకున్న సినిమా ఎలా వచ్చిందో కూడా వెల్లడించింది. ఆరంభ చిత్రం (ముకుంద)లో అవకాశం కమర్షియల్ గా క్లిక్ అయ్యిందని అప్పటి నుండి ఇది తనకు అద్భుతమైన రైడ్ గా మారిందని వెల్లడించింది.ప్రముఖ మ్యాగజైన్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పూజా ఈ సంగతులన్నీ వెల్లడించింది. ప్రతి చిత్రం దేనికదే ప్రత్యేకం.. దానికంటూ ఒక స్వీయ విధిరాత ఉంటుందని తాను భావిస్తానని పూజా తెలిపింది. అయితే ఒక చిత్రం బాగా ఆడినా ఆడకపోయినా కానీ భవిష్యత్తులో తాను మాత్రం ప్రభావితం కాకూడదనే ఉద్దేశ్యంతో తాను బాక్సాఫీస్ ఫలితానికి ఏ విధంగానూ అటాచ్ చేసుకోనని తెలిపింది. జయాపజయాలను ఖాతరు చేయనని కూడా అంది.తన కెరీర్ లో ఇప్పటివరకు బెస్ట్ మూవీస్ గురించి లీస్ట్ మూవీ గురించి పాయింట్లను వివరిస్తూ వరుసగా ఆరు హిట్ చిత్రాలను కలిగి ఉండడం బెస్ట్ అని తెలిపింది. ఇది అద్భుతమైన అనుభూతి అని తెలిపింది. అయితే కెరీర్ ప్రారంభంలోనే తన లీస్ట్ పాయింట్ గురించి ప్రస్థావిస్తూ 'మొహంజోదారో' పేరును తెలిపింది. హిందీ డెబ్యూ 'మొహంజోదారో' ఫ్లాపయ్యాక ఆ ఏడాది అంతా తనకు పని లేదని కూడా తెలిపింది.పూజా హెగ్డే తన కెరీర్ లో టర్నింగ్ పాయింట్ గురించి చెబుతూ.. తాను చేయాలనుకున్న సినిమాలు తనవైపు వచ్చినా కానీ దురదృష్టవశాత్తు అవి బాక్సాఫీస్ వద్ద సక్సెస్ కాలేదని తెలిపింది. చివరికి కమర్షియల్ గా క్లిక్ అయిన పెద్ద మూవీ ఒకటి ఉందని తెలిపింది. అది బహుశా జూనియర్ ఎన్టీఆర్ తో అరవింద సమేత వీర రాఘవ చిత్రం గురించి ప్రస్తావించిందని భావించాలి. అప్పటి నుండి పూజా తనకు అద్భుతమైన రైడ్ సాధ్యమైందని తెలిపింది. తాను ఇంకా చాలా దూరం వెళ్ళాలి అని అంది. ఎన్నో రకాల సినిమాలు చేయాలని తహతహలాడుతున్నానని.. చాలా మంది తన ఫేవరెట్ దర్శకులతో కలిసి పనిచేయాలనుకుంటున్నానని తెలిపింది.

## రామ్ పోతినేని "విజిల్" సాంగ్ కి అద్దిరిపోయే రెస్పాన్స్!

రామ్ పోతినేని హీరోగా, డైరెక్టర్ లింగుస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్ టైనర్ ది వారియర్. ఈ చిత్రం లో రామ్ ఒక పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో నటిస్తున్నారు. రామ్ సరసన హీరోయిన్ గా కృతి శెట్టి నటిస్తుంది. సిల్వర్ స్క్రీన్ పతాకం పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సెన్సేషన్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు, వీడియో లు, పాటలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి విశేష స్పందన లభిస్తోంది. అయితే ఈ చిత్రం నుండి విడుదల అయిన మరో మాస్ సాంగ్ విజిల్ కి సూపర్ మాస్ రెస్పాన్స్ వస్తోంది. ఈ పాటకు తెలుగు మరియు తమిళ భాషల్లో కలిపి 12 మిలియన్స్ కి పైగా వ్యూస్ రావడం విశేషం. సోషల్ మీడియాలో ది వారియర్ చిత్రం సాంగ్స్ ఓ రేంజ్ లో క్రేజ్ ను సొంతం చేసుకున్నాయి. ఆది పినిశెట్టి విలన్ గా నటిస్తున్న ఈ చిత్రం ను జూలై 14, 2022 న ప్రపంచ వ్యాప్తంగా భారీగా థియేటర్ల లో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.

# ఇట్లు మారేడుమిల్లి.. టీమ్ ఇంత శ్రమించారా?

గత ఇరవైఏళ్ల సినీ ప్రయాణంలో హీరో అల్లరి నరేష్ తనదైన మార్కు కామెడీ ఎంటర్ టైనర్ లకే ప్రధాన్యం ఇనస్తూ వచ్చారు. ఆయనతో అత్యధిక శాతం అంటే నూటికి 99 శాతం దర్శకులు నిర్మాతలు కామెడీ ఎంటర్ టైనర్స్ చేయడానికే ఇష్టపడ్డారు. కానీ ఒక్కరిద్దరు దర్శకులు మాత్రమే నరేష్ లోని కొత్త కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. అలా కొత్త పంథాలో నరేష్ ని ఆవిష్కిస్తూ 'నేను' ప్రాణం వంటి సినిమాలు రూపొందారు.ఇవి నరేష్ లోని కొత్త కోణాన్ని ఆవిష్కరించాయి. అయితే ఆ తరువాత నరేష్ తో ఈ తరహా చిత్రాలు చేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. కామెడీ చిత్రాల్లో నటించడం మొనాటనీగా ఫీలవుతున్న తరుణంలో అల్లరి నరేష్ ని కొత్తగా ఆవిష్కరించిన మూవీ 'నాంది'. నరేష్ ని సీరియస్ పాత్రలో చూపించి సరికొత్త ఇమేజ్ ని అందించింది. కామెడీ సినిమాలే కాదు.. కొత్త తరహా సినిమాలు




కూడా నరేష్ చేయగలడని నిరూపించింది. ఈ మూవీ అందించిన ఉత్సాహంతో ఇప్పుడు అల్లరి నరేష్ ఇదే పంథాని అనుసరిస్తూ కొత్త తరహా సినిమాలు చేస్తున్నారు.అల్లరి నరేష్ నటిస్తున్న తాజా చిత్రం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'. రాజ్ మోహన్ ఈ మూవీ ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో వుంది. హాస్య మూవీస్ బ్యానర్ పై జీ స్టూడియోస్ సమర్పణలో రాజేష్ దండ ఏఆర్ మోహన్ నిర్మిస్తున్నారు. మారేడు మిల్లి అడవుల్లో టీమ్ షూటింగ్ చేస్తోంది. 55 రోజుల పాటు ఈ మూవీ కోసం టీమ్ యుద్ధం చేసిందని చెప్పొచ్చు. కెమెరామెన్ డైరెక్టర్ ఈ మూవీ షూటింగ్ కోసం రిస్క్ లు చేస్తూ షూట్ చేసిన తీరు ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా మంగళవారం ఈ మూవీ ప్రీ టీజర్ ని చిత్ర బృందం విడుదల చేసింది. ఆనంది హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ ప్రీ టీజర్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. రోప్ ల సహాయంతో కెమెరామెన్ ని ఓ హీమ్యాన్ స్పైడర్ మ్యాన్ చెట్ల మధ్య వేలాడదీసి షూట్ చేసిన విజువల్స్ చాలా హైలైట్ గా నిలవనున్నట్టుగా తెలుస్తోంది. ఇక ఒక్కో లొకేషన్ కు చేరుకోవడానికి టీమ్ కు కాలినడకన నాలుగు గంటలు పట్టేదట. కొండలు గుట్టు.. వాగులు వంకలు చెట్లు.. తుప్పల్లో నడుస్తూ టీమ్ తో పాటు హీరో హీరోయిన్ కాలినడకన లొకేషన్ కు చేరుకున్నారట.

250 మంది టీమ్ సైనికుల్లా ఈ మూవీ షూటింగ్ కోసం శ్రమించారని తెలుస్తోంది. 22 అత్యంత ప్రమాదకరమైన లొకేషన్ లలో షూట్ చేశారట. అంతే కాకుండా మారేడు మిల్లి అడవుల్లో వున్న వంజాంగి కి ఉదయం 3 గంటలకే వెళ్లేవారట. ఇందు కోసం టీమ్ 6 కిలోమీటర్ల వరకు ట్రెక్కింగ్ చేయడం విశేషం. ప్రమాదమని తెలిసినా సినిమా ఔట్ పుట్ కోసం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' టీమ్ రిస్క్ చేయడం విశేషంగా చెబుతున్నారు. ఈ మూవీ టీజర్ ని జూన్ 30న విడుదల చేయబోతున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ మూవీకి రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ ని అందిస్తున్నారు.

# నేను డైరెక్టర్ ని కాదు కేవలం మీడియేటర్ ని


తనదైన మార్కు కుటుంబ భావోద్వేగాల్ని జోడించి కమర్షియల్ ఎంటర్ టైనర్ లని అందిస్తూ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తుంటారు దర్శకుడు మారుతి. ప్రస్తుతం ఆయన తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ పక్కా కమర్షయల్. గోపీచంద్ హీరోగా నటించారు. రాశిఖన్నా హీరోయిన్.గీతా ఆర్ట్స్ 2 యువీ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మించిన కమర్షియల్ ఎంటర్ టైనర్ ఇది. జూలై 1న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలోకి రాబోతోంది. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా దర్శకుడు మారుతి ప్రమోషన్స్ తో బిజీ బిజీగా గడిపేస్తున్నారు.ఇందులో భాగంగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకుడు మారుతి ప్రభాస్ చిరంజీవిలతో చేయబోయే ప్రాజెక్ట్ లపై పలు ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు. వారిని తన సినిమాల్లో ఎలా చూపించబోతున్నాడో వివరించాడు. ఫ్యాన్స్ దృష్టి కోణం నుంచి హీరోలని వాళ్లు ఏ విధంగా చూడాలనుకుంటున్నారో తెలుసుకుని అదే పంథాలో వారిని ఆవిష్కరిస్తుంటానని చెప్పుకొచ్చారు. చిరంజీవి అయినా ప్రభాస్ అయినా ఆడియన్స్ కోరుకున్న పంథాలోనే వారిని ఆవిష్కరించాలనుకుంటానని తెలిపారు. అంతే కాకుండా ప్రేక్షకులు ఎలా హీరోలని చూడాలని ముచ్చటపడుతున్నారో.. ఎలాంటి పాత్రల్లో చూపిస్తే వారికి నచ్చుతుందో ... ఆ విషయాల్ని హీరోలకు స్పష్టంగా వివరిస్తాను. వారి ఫీలింగ్స్ కి దగ్గరగా హీరోల పాత్రలు వుండేలా తీర్చిదిద్దుతుంటాను. ఈ విషయంలో నేను డైరెక్టర్ గా కాకుండా హీరోలకు ప్రేక్షకులకు మధ్య వుండే మీడియేటర్ లా వ్యవహరిస్తానన్నారు. ఇదే సందర్భంగా మెగాస్టార్ చిరంజీవితో పాటు ప్రభాస్ తోనూ తాను సినిమాలు చేయబోతున్నానని క్లారిటీ ఇచ్చారు.ఈ రెండు చిత్రాలకు సంబంధించిన పూర్తి వివరాల్ని పక్కా కమర్షయిల్ రిలీజ్ అయిన మూడు వారాల తరువాత



వెల్లడిస్తానని స్పష్టం చేశారు. ఇక ప్రభాస్ తో చేయబోతున్న సినిమా విషయంలో ఎలాంటి ప్రయోగాలు చేయడం లేదని ప్రభాస్ మార్కు యాక్షన్ అంశాలకు తన మార్కు కామెడీ అంశాలని జోడించి చేయబోతున్నాడట మారుతి. దిలా వుంటే ఇండస్ట్రీ వర్గాలు మాత్రం ఈ దర్శకుడి క్రేజీ ప్రాజెక్ట్ లని చూసి అదృష్టం అంటే ఇలానే వుంటుందేమో! అని కామెంట్ లు చేస్తున్నారట. ఒకే సారి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో డీవీవీ దానయ్య సినిమా.. అలాగే ఎదురుచూడని మెగాస్టార్ చిరంజీవి నుంచి ఆఫర్ రావడం.. దాన్ని ఉవీ క్రియేషన్స్ వారు నిర్మిస్తామని చెప్పడంతో అద్‌బుష్టం అంటే మారుతిదే అంటూ ఇండస్ట్రీ వర్గాలు కామెంట్ లు చేస్తున్నారట.

# గర్భంతో అలియాభాట్ హాలీవుడ్ సాహసం?


బాలీవుడ్ నటి అలియాభట్ గర్భం దాల్చిన శుభవార్తని నిన్నటి రోజున ప్రకటించిన సంగతి తెలిసిందే. కపూర్ ఇంట కుమారుడో? మనవడో? రాబోతున్నాడు అన్న వార్త తో ఒక్కసారిగా రెండు కుటుంబాల ఆనంధానికి అవదుల్లేవ్. వాళ్లతో పాటు అభిమానులు అంతే సంతోషించారు. కపూర్ ఇంట జూనియర్ రాక్ స్టార్ రాబోతున్నాడంటూ అప్పుడే అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాలు సైతం వెల్లడిస్తారు.ఇక తల్లిదండ్రులుగా ప్రమోట్ అవుతోన్న అలియాభట్-రణబీర్ కపూర్ ఆనందాన్ని అయితే మాటల్లో వర్ణించలేం. బుజ్జి పాపాయికి ఏడాదిలోగానే తల్లిదండ్రులుగా మారిపోతున్నాం అన్న ఉత్సాహం లో ఉన్నారు. అప్పుడే బేబి పట్ల జాగ్రత్తలు మొదలైపోయాయి. అమ్మతరుపు. .అత్త గారు తరపు వారు తొమ్మిది నెలలు పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచిస్తున్నారు. ఇలాంటి వ్యవహారాలు అన్ని సాధారణంగా కెరీర్ పై కొంత ప్రభావాన్ని చూపిస్తాయి. గర్భం దాల్చిన తర్వాత....నెలలు నిండుతున్న సమయంలో తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలు కొన్ని ఉంటాయి. వాటిని తూచ తప్పకుండా పాటిస్తూనే పనులు చూసుకోవాల్సి ఉంటుంది. అయితే అలియాభట్ పరిస్థితి మాత్రం ఇక్కడ భిన్నంగా కనిపిస్తుంది.ప్రధానంగా హాలీవుడ్ ప్రాజెక్ట్ అలియాకి



గర్భానికి అడ్డు తగిలేలా కనిపిస్తోంది. ఇటీవలే అలియాభట్ హాలీవుడ్ సినిమా 'హార్ట్ ఆఫ్ స్టోన్' షూటింగ్ లో భాగమైన సంగతి తెలిసిందే. ఈ యాక్షన్ అడ్వెంచర్ షూట్ లో భాగంగా అలియా పై మే నెలలో బ్రిటన్ లో కొన్ని యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించారు. ఇంకా పూర్తి చేయాల్సిన కొన్ని బ్యాలెన్స్ సన్నివేశాలున్నాయి.వాటికి ఇంకా సమయం ఉండటంతో తిరిగి ముంబై వచ్చేసింది. అటుపై హిందీ సినిమా 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ' షూటింగ్ లో జాయిన్ అయింది. ముంబై షెడ్యూల్ పూర్తికాగానే లండన్ వెళ్లి మళ్లీ 'హార్ట్ ఆఫ్ స్టోన్' బ్యాలెన్స్ సన్నివేశాలు పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటికే మెజార్టీ పార్ట్ షూట్ పూర్తయినప్పటికీ పెండింగ్ సీన్స్ కొన్నే ఉన్నా...నడుముకి రోప్ ని బలంగా బిగించుకుని చేయాల్సిన సీన్స్ కొన్ని ఉన్నాయట. ఈనేపథ్యంలో అలియా వాటిలో పాల్గొంటుందా? లేదా? అన్న సందేహం వ్యక్తమవుతోన్న నేపథ్యంలో అలియా మాత్రం వెనక్కి తగ్గడానికి ఏమాత్రం ఇష్టపడటం లేదని సన్నిహిత వర్గాల సమాచారం. అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని ఆ సన్నివేశాలు పూర్తి చేస్తుందని సన్నిహితుల నుంచి తెలుస్తుంది. అయితే వాటి చిత్రీకరణ నెమ్మదిగా సాగుతుందని..అనుకున్న షెడ్యూల్ ప్రకారం పూర్తికాపోవచ్చని సమాచారం.ఆలస్యం అవుతుందే తప్ప వాటిని అలియా తప్పక పూర్తిచేసే ఇండియాకి తిరిగొస్తుందని ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనా అలియాభట్ మాత్రం గర్భంతో పెద్ద సాహసం చేస్తుందన్నది వాస్తవం. సాధారణంగా ఏ నటి గర్భంతో యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొనరు. అవసరమైె సినిమా నుంచి తప్పుకుంటారు తప్ప! రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడరు. కానీ అలియా మాత్రం రిస్క్ తీసుకోకపోతే రస్క్ దొరకదని బలంగా సంకల్పించి ముందుకు వెళ్తుంది.

## వైష్ణవ్ తేజ్ "రంగ రంగ వైభవంగా" టీజర్ కి సూపర్ రెస్పాన్స్!

పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా కేతికా శర్మ హీరోయిన్ గా గిరీషయ్య దర్శకత్వం లో తెరకెక్కుతున్న రొమాంటిక్ ఎంటర్టైనర్ రంగ రంగ వైభవంగా. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు, వీడియో లు, పాటలు విడుదలై ప్రేక్షకులని, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం కి సంబంధించిన టీజర్ ను చిత్ర యూనిట్




విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ టీజర్ కి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ఈ టీజర్ కి యూ ట్యూబ్ లో 4 మిలియన్స్ కి పైగా వ్యూస్ రాగా, 100కే కి పైగా లైక్స్ రావడం విశేషం. ఈ టీజర్ కి వచ్చిన రెస్పాన్స్ తో సినిమా పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వరుస సినిమాలతో బిజీ అవుతోన్న పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com